http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 3 ఆగస్టు 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## జెన్-జీ ఎప్పుడూ బీజేపీతోనే ఉన్నారు

- సమాజంలోని ప్రతి వర్గం మోదీకి అండగా నిలుస్తుందనే నమ్మకం ఉంది: పీయూశ్
- మోదీ దార్శనికతతో దేశాన్ని మాదక ద్రవ్య రహితంగా చేయడమే లక్ష్యం
- భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే మన యువత ఉత్సాహం వికసిత్ భారత్‌కు పునాది వేస్తుంది : పీయూశ్ గోయెల్ వెల్లడి



## బీజేపీలో ఎక్కువ మంది చందా దొంగలే



- ఆ విషయంలో బాధ్యతెందుకు వహించరు?
- శిలా పూజ నుంచి విరాళాల చోరీ మొదలైందని ఆరోపించిన కాంగ్రెస్
- బీజేపీ రామమందిరాన్ని నిర్మించలేదని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిర్మాణం జరిగిందని వ్యాఖ్యలు



## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

- రంగంలోకి దిగిన హైడ్రా, మాన్‌సూన్ టీమ్‌లు
- రాజధాని నగరంలో పలు ప్రాంతాల్లో కురిసిన వాన
- వర్షం కారణంగా రోడ్లపై నిలిచిన వరద నీరు
- ఆయా ప్రాంతాల్లో రంగంలోనికి దిగిన హైడ్రా
- వరద నీటిని తొలగించేలా చర్యలు

హైదరాబాద్

హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. నగరంలో ఉదయం ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలు సాయంత్రం వర్షం కురవడంతో సతమతమయ్యారు. నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డ, బోరబండలో వాన కురిసింది. యూసఫ్‌గూడ, కృష్ణానగర్, మధురానగర్, ముషీరాబాద్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్ ప్రాంతాల్లో - మిగతా3లో

# మారుతున్న రాజకీయం

- పాదయాత్రల నుంచి పబ్లిక్ సర్వీస్ వరకు...
- మారుతున్న రాజకీయాల కొత్త ఫార్ములా!
- ఒకప్పుడు రాజకీయాల్లో ప్రజల మనసు గెలవాలంటే పాదయాత్రే ప్రధాన ఆయుధంగా ఉండేది
- వేల కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకోవడం ద్వారా నాయకులు తమ రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకునేవారు
- కానీ కాలం మారుతోంది... రాజకీయ కమ్యూనికేషన్ కూడా మారుతోంది




హైదరాబాద్

ఒకప్పుడు రాజకీయాల్లో ప్రజల మనసు గెలవాలంటే పాదయాత్రే ప్రధాన ఆయుధంగా ఉండేది. వేల కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకోవడం ద్వారా నాయకులు తమ రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకునేవారు. కానీ కాలం మారుతోంది... రాజకీయ కమ్యూనికేషన్ కూడా మారుతోంది. ఇప్పుడు జాబ్ మేళాలు, మెడికల్ క్యాంపులు, మహిళా సమావేశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ కావడం వంటి కొత్త పద్ధతులు రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. మరి నిజంగానే - మిగతా3లో



## జంతర్ మంతర్ వేదికగా విధ్వంసానికి పాక్ ప్లాన్

- జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న హమీమ్ మండల్ అనే ఉగ్రవాద అనుమానితుడిని తూర్పు బర్ధమాన్ జిల్లాలో అరెస్ట్
- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఇటీవల జరిగిన నిరసనల్లో పోలీసుల వేషధారణలో చొరబడి అల్లర్లు సృష్టించాలనేది ఈ ఉగ్రవాద కుట్ర ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర ముఖ్యమంత్రి కదలికలపై నిఘా ఉంచాలని, రక్షణ లేని ప్రాంతాల వివరాలు సేకరించాలని పాకిస్థాన్ హ్యాండ్లర్లు హమీమ్‌ను ఆదేశించినట్లు వెల్లడి



## వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం

- వికసిత భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా 'నశా ముక్త్ యువ' ప్రారంభం
- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ యువతకు ప్రధాని మోదీ పిలుపు
- 2047 నాటికి వికసిత భారత్ సాధనకు ఆరోగ్యవంతమైన యువత అవసరం



## రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు

- ఉత్తర తెలంగాణలో అతివృష్టి, దక్షిణాన అనావృష్టి!
- జులై ఆఖరి వారంలో ఊపిరి పీల్చుకున్న పలు జిల్లాలు
- కొన్ని జిల్లాల్లో ఇంకా తీవ్ర వర్షపాత లోటు
- జూన్, జులై నెలల్లో –5 శాతం లోటు

హైదరాబాద్

జులై నెల నాలుగో వారంలో అనూహ్యంగా ఏర్పడిన వాయుగుండం రాష్ట్ర వర్షపాత అంచనాలను తలకిందులు చేసింది. సుమారు 44 శాతానికి పైగా వర్షపాత లోటు ఉండొచ్చని వాతావరణ విశ్లేషకులు భావించగా, చివరికి దాదాపు సాధారణ పరిస్థితి (–1శాతం)కి చేరింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు అన్నదాతల ఆశలకు ఊపిరి పోయగా, దక్షిణ జిల్లాల్లో మాత్రం ఇంకా లోటు తీవ్రత కొనసాగుతోంది. నైరుతి రుతుపవనాల్లో జూన్, జులై నెలలు కలిపి తెలంగాణ రాష్ట్రంలో –5 - మిగతా3లో

## వైభవోపేతంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

- అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- సికింద్రాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన లష్కర్ బోనాలు
- ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి భక్తుల ప్రత్యేక పూజలు
- మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

సికింద్రాబాద్‌లో లష్కర్ బోనాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సీఎంకు నిర్వాహకులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. సీఎంతో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్‌లు ఉన్నారు. కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, బంగారు బోనం సమర్పించారు. అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు పడాలని - మిగతా3లో




## ఈనెల 5న సీజేపీ కోర్ కమిటీ సమావేశం

- భవిష్యత్ కార్యాచరణపై చర్చ
- అభిజీత్ దీప్కే నివాసంలో సీజేపీ కోర్ కమిటీ భేటీ
- భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్న సీజేపీ కోర్ కమిటీ
- ఈ ఉద్యమాన్ని క్షేత్రస్థాయికి ఎలా తీసుకెళ్లాలి?
- విద్యార్థులపై నమోదైన కేసుల ఉపసంహరణ విషయమై కేంద్రంపై ఎలా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చించే అవకాశం

# వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం

దేశ యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి దూరంగా, శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే 'వికసిత భారత్' సంకల్పం నెరవేరుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో నేటి తరం యువత చూపిస్తున్న నిబద్ధత, సామాజిక స్పృహ తన నమ్మకాన్ని మరింత బలపరిచాయని ఆయన ప్రశంసించారు. నేడు 'నశా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రధాని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా యువతను ఏకతాటిపైకి తెచ్చి, మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. 'మై భారత్' వాలంటీర్ల నేతృత్వంలో ఇది ఒక ప్రజా భాగస్వామ్య (జన్ భాగీదారీ) ఉద్యమంగా రూపుదిద్దుకుంది. "మనం ఒక గొప్ప, ముఖ్యమైన సంకల్పం కోసం ఇక్కడ సమావేశమయ్యాం. ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యక్తి, కుటుంబం లేదా సమాజం కోసం కాదు. ఇది దేశం కోసం. వికసిత భారత్ దిశగా దేశం అడుగులు వేస్తున్నప్పుడు, యువత డ్రగ్స్ సమస్యకు దూరంగా ఉండటం అత్యవసరం" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాశీతో ఈ కార్యక్రమానికి ఉన్న అనుబంధాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. "కాశీ ఎంపీగా, ఈ కార్యక్రమం గతేడాది పవిత్ర కాశీ క్షేత్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కావడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. దీనివల్ల ఈ కార్యక్రమానికి శాస్త్రీయ దృక్పథంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, సాధువుల ఆశీస్సులు, సాంస్కృతిక వారసత్వం కూడా తోడయ్యాయి" అని ఆయన అన్నారు. 2025 జులైలో వారణాసిలో జరిగిన యూత్ స్పిరిచ్యువల్ సమ్మిట్‌లో దేశంలోని 125 ఆధ్యాత్మిక సంస్థలు ఐదేళ్ల రోడ్‌మ్యాప్‌తో 'కాశీ డిక్లరేషన్'ను ఆమోదించాయని, వారంతా లక్షలాది పౌరులకు సేవ



చేస్తున్నారని మోదీ వివరించారు. యువతను దేశానికి 'అమృత తరం' (అమృత్ పీఢి)గా అభివర్ణించిన ప్రధాని.. "రాబోయే 20-25 ఏళ్లలో మీ జీవితాలకు మీరే దిశానిర్దేశం చేసుకుంటారు. 2047 నాటికి వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేసేది మీరే. ఆ విజయాన్ని సంపూర్ణంగా ఆస్వాదించేది కూడా మీరే. దేశానికి మీ శక్తి, సృజనాత్మకత, ప్రతిభ ఎంతో అవసరం. కాబట్టి దేశం కోసం, మీ సొంత జీవితాల కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండండి" అని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు, ధ్యాన శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 'మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే యువతే వికసిత భారత్‌కు అసలైన బలం' అనే సందేశాన్ని దేశంలోని ప్రతి యువకుడికి చేర్చడమే ఈ ఉద్యమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# జెన్-జీ ఎప్పుడూ బీజేపీతోనే ఉన్నారు

జెన్ జీ ఎల్లప్పుడూ బీజేపీతోనే ఉన్నారని, సమాజంలోని ప్రతి వర్గం ప్రధాని మోదీకి అండగా నిలుస్తుందనే నమ్మకం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ ఆదివారం అన్నారు. మోదీ ప్రారంభించిన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్'ను గోయెల్ ప్రశంసించారు. దేశ యువత ఉత్సాహం భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మారుస్తుందని ఆయన అన్నారు. "జెన్ జీ ఎల్లప్పుడూ మాతోనే ఉన్నారు. జెన్ జీ మద్దతు, యువత శక్తి లేకుండా ప్రధాని మూడుసార్లు గెలిచి ఉండేవారు కాదు. సమాజంలోని ప్రతి వర్గం ప్రధాని మోదీతో నిలబడుతుందనే పూర్తి విశ్వాసంతో మేము ఉన్నాం. భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే మన యువత ఉత్సాహం వికసిత్ భారత్‌కు పునాది వేస్తుంది. ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా యువతీ యువకులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సాగే ఈ సామూహిక పోరాటంలో చేరతారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని పీయూశ్ గోయెల్ అన్నారు.

**రాహుల్ గాంధీ భయపడుతున్నారు!**

మరోవైపు ప్రధాని మోదీకి యువతలో పెరుగుతున్న ఆదరణ చూసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భయపడుతున్నారు అని గోయెల్? అన్నారు. రాహుల్ గాంధీ గతంలో తనకు తానే యువ నాయకుడిగా చెప్పుకుంటారు. కానీ ఇప్పుడు ఆ స్థాయి ఆదరణ ఆయనకు లేదు అని ఎద్దేవా చేశారు. యువ ఓటర్లు మద్దతు ఎప్పుడూ బీజేపీకే ఉంటుందని అన్నారు. భారత్?ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న ప్రధాని మోదీ దార్శనికతకు వారు జై కొడుతున్నారని పేర్కొన్నారు.

**డ్రగ్స్ రహిత సమాజం కోసం**

1997 నుంచి 2012 మధ్య జన్మించిన యువతను జెన్ జీ ఉంటారు. ప్రధాని మోదీ ఈ రోజు 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్? భారత్ సంకల్ప్? అభియాన్?' ప్రారంభించి, 28 వేలకుపైగా ప్రాంతాల్లోని కోటి మందికి పైగా యువతతో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మాట్లాడారు. తాము ప్రారంభించిన ఈ కార్యక్రమం వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు, కుటుంబాలు, సమాజం, యావత్ దేశ విస్తృత ప్రయోజనాలను అందిస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్?



సంకల్ప్ అభియాన్? కోసం మాదకద్రవ్య రహిత సమాజం ఉండాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ముఖ్యంగా యువత శారీరకంగా ఆరోగ్యంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, ఆత్మవిశ్వాసంతో ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల వంటి వినాశకరమైన అలవాట్లకు శాశ్వతంగా దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్‌లో భాగంగా చేపట్టిన మాదక ద్రవ్య రహిత యువత కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని డ్రగ్స్ రహిత సమాజం దేశాభివృద్ధికి ఎంత అవసరమో వివరించారు. గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇప్పుడు 125 ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్రప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని చెప్పారు. ఈ ఉద్యమం కేవలం ఓ వ్యక్తి కోసమో, ఓ కుటుంబం కోసమో కాదని వాటన్నింటికి మించి దేశం కోసమని ప్రధాని మోదీ తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే యువత శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండటమే కాకుండా డ్రగ్స్ లాంటి మహమ్మారులకు దూరంగా ఉండటం అత్యంత ఆవశ్యకమని ప్రధాని చెప్పారు. "ఓ యువకుడు డ్రగ్స్ మహమ్మారి బారినపడితే, అప్పుడు ఆ యువకుడే మాత్రమే కాదు ఓ కల కూడా ఓడిపోతుంది. ఓ కల అంతరించిపోతుంది. ఓ కుటుంబం ఓడిపోతుంది. కుటుంబమంతా నాశనం అవుతుంది. సమాజం కూడా అసహ్యించుకుంటుంది. మత్తు కేవలం శరీరానికి మాత్రమే నష్టం చేయదు. మత్తు ఓ తల్లి నవ్వును కూడా లాగేసుకుంటుంది" అని మోదీ అన్నారు.

## విద్యార్థుల ఆందోళనలో ఉగ్రవాదుల కుట్ర

# పోలీసు యూనిఫాంలో చొరబడేందుకు యత్నం

బంగాల్‌లో రెండ్రోజుల క్రితం పట్టుబడ్డ అనుమానిత ఉగ్రవాది హమీమ్ మోండల్ పోలీసుల విచారణలో కీలక విషయాలు వెల్లడించాడు. ఇటీవల దిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల చేపట్టిన ఆందోళనల్లోకి చొరబడి, అల్లర్లు సృష్టించేందుకు అతడు ప్లాన్ చేసినట్లు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఐజీ గౌరవ్ శర్మ తెలిపారు. బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారిని సైతం లక్ష్యంగా చేసుకున్నాడని వెల్లడించారు. అతడికి సహకరించిన యువతిని కూడా అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

**బంగాల్ సీఎం లక్ష్యంగా ప్రణాళికలు**

బంగాల్లోని తూర్పు బర్ధమాన్ జిల్లాలో హమీమ్ మోండల్ అనే అనుమానిత ఉగ్రవాదిని స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రెండు రోజుల క్రితం అరెస్టు చేశారు. ఉగ్రసంస్థ జైషే మహ్మద్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు అతడు పనిచేస్తున్నట్లు ఐజీ గౌరవ్ శర్మ తెలిపారు. ముఖ్యమంత్రి సువేందు అధికారి కదలికలపై నిఘా ఉంచి, ఆయనకు ఎక్కడ భద్రత తక్కువగా ఉంటుందో సమాచారం సేకరించాలని పాకిస్థానీ హ్యాండ్లర్లు హమీమ్‌ను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. పోలీసు యూనిఫాంలో దిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనల్లోకి చొరబడి, విధ్వంసం సృష్టించేందుకు కూడా అతడు ప్లాన్ చేశాడని చెప్పారు.

**పోలీసుల అదుపులో ఝార్ఖండ్ యువతి**

అయితే అతడు జంతర్‌మంతర్ వద్దకు వెళ్లాడా? లేదా? అనే విషయాన్ని తెలుసుకోవడానికి ఉగ్ర హ్యాండ్లర్‌లతో వారు చేసిన చాట్‌లను పరిశీలిస్తున్నామని ఐజీ గౌరవ్ శర్మ వివరించారు. హమీమ్‌కు సహకరించిన ఝార్ఖండ్ యువతి అర్పితా సర్కార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



హనీట్రాప్ ద్వారా రాజకీయ నాయకులు, ప్రముఖుల నుంచి సమాచారం సేకరించి వాటిని హమీమ్‌కు పంపుతోందని పోలీసులు తెలిపారు. యువతి అర్పిత సర్కార్ హమీమ్‌కు ప్రియురాలని అధికారులు వెల్లడించారు. బంగాల్ మంత్రి ఉమేష్ రాయ్ కుమారుడిని హనీట్రాప్ ద్వారా కిడ్నాప్ చేసి, భారీగా డబ్బు వసూలు చేసేందుకు వీరిద్దరూ ప్లాన్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. చిన్నస్థాయి నేతలను పరిచయం చేసుకొని వారి ద్వారా ప్రముఖ నేతలపై నిఘా పెట్టడం, తమ వారిని రాజకీయ పార్టీల్లో కార్యకర్తలుగా నియమించడం వంటి పనులకు హమీమ్ ఆమెను వినియోగించుకునేవాడు.

**దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు**

పాకిస్థాన్‌కు చెందిన షెహజాద్ భట్టి గ్యాంగ్‌తో వీరికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. రానా, ఉజైర్, అబిద్ జట్, అనే పేర్లతో ఉన్న పాక్ హ్యాండ్లర్ల ద్వారా వీరికి ఆదేశాలు వచ్చినట్లు గుర్తించారు. ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా నిందితులిద్దరూ సమాచారాన్ని పంచుకునేవారని కనుగొన్నారు. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన ఈ ఇద్దరూ, తర్వాత పాకిస్థాన్ ఆపరేటర్ల వలలో పడి తీవ్రవాద భావజాలాన్ని అలవర్చుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరు ఎస్?టీఎఫ్ కస్టడీలో ఉన్నారు. ఈ ఉగ్రవాద నెట్‌వర్క్‌కు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టేందుకు అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌కు చెందిన ఐదుగురు ముష్కరులను గుజరాత్ ఏటీఎస్ అధికారులు గతంలో అరెస్టు చేశారు. పటన్ జిల్లా సిద్ధపూర్ తాలూకా ఖడియాల్ గ్రామంలో వీరందరినీ అదుపులోకి తీసుకున్నారు. వారిని బిలాల్ అబిద్‌భాయ్ షేరా, మహ్మద్ అయూబ్ కడివాలా, మహ్మద్ పాలన్‌పురి, షఫియా రాయిస్ ముక్తి, మహ్మద్ హసన్ కర్దియాగా గుర్తించారు. అహ్మదాబాద్‌ను కేంద్రంగా చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా తమ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు ఈ ముఠా ప్రయత్నించినట్లు ఏటీఎస్ అధికారులు పేర్కొన్నారు. ఈ మాడ్యూల్ గుజరాత్‌కే పరిమితం కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించే ప్రయత్నం చేసినట్లు అనుమానాలు ఉన్నాయని స్పష్టం చేశారు. నిందితులను అహ్మద్, ఇబ్రహీం, ముదస్సిర్, జకారియా దురానీ, ముఫ్తీ ఫౌజాన్, మహమ్మద్ అమీన్ షేరా, మహమ్మద్ అబ్దుల్, బిలాల్ మహమ్మద్‌గా ఏటీఎస్ అధికారులు గుర్తించారు.

## ఈనెల 5న సీజేపీ కోర్ కమిటీ సమావేశం

కాక్రోచ్ జనతా పార్టీ తదుపరి కార్యాచరణపై దృష్టి పెట్టింది. ఈ నెల 5న భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేసేందుకు కాక్రోచ్ జనతా పార్టీ కోర్ కమిటీ సమావేశం జరగనుంది. ఛత్రపతి శంభాజీనగర్‌లోని అభిజీత్ దీప్కే నివాసంలో ఈ భేటీ జరగనుందని సీజేపీ వర్గాలు తెలిపాయి. వాలంటీర్లు, విద్యార్థులతో మాట్లాడి వారి ఆలోచనలు, సూచనలతో సమావేశానికి రావాలని సీజేపీ కోర్ కమిటీ సభ్యులకు సూచించినట్లు పేర్కొన్నాయి. ఈ ఉద్యమాన్ని క్షేత్రస్థాయికి ఎలా తీసుకెళ్లాలి? విద్యార్థులపై నమోదైన కేసుల ఉపసంహరణ విషయమై కేంద్రంపై ఎలా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఈ భేటీ తర్వాత జబ్రూ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు జబ్రూ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే చిన్నారులతో కలిసి స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకొన్నారు. విద్యార్థులు, స్థానికులతోపాటు పొరుగు జిల్లాల నుంచి వచ్చిన సందర్శకులను కలిశారు. దిల్లీ జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా జబ్రూ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలకు దేశవ్యాప్తంగా జెన్-జీల నుంచి విశేష స్పందన లభించటమే కాకుండా గతవారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన రాజీనామా చేయాల్సి వచ్చింది.

**అభిజీత్ దీప్కే కుటుంబ ఆర్థిక వ్యవహారాలపై దర్యాప్తు చేపట్టాలని డిమాండ్**

మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కుటుంబ ఆర్థిక వ్యవహారాలపై దర్యాప్తు చేపట్టాలని సూరత్‌కు చెందిన ఆర్టీఐ కార్యకర్త అమిత్ తివారీ విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్రలో రిటైర్డ్ ఉద్యోగి అయిన దీప్కే తండ్రి భగవాన్‌రావు కుమారుడి అమెరికా ఉన్నత విద్యకు అవసరమైన నిధులు ఎలా సమకూర్చారో పరిశీలించాలని ఆదాయపు పన్ను అధికారులకు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో సీజేపీకి సీనియర్ న్యాయవాది, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ ప్రకటించిన రూ.కోటి న్యాయ సహాయ నిధిపై కూడా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ నిధిపై జీఎస్‌టీ వర్తిస్తుందా అనే విషయాన్ని కూడా సంబంధిత అధికారులు పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఇటీవల నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులు, నిర్వాహకులకు న్యాయ సహాయం అందించేందుకు ప్రజల విరాళాలతో ఆన్‌లైన్ లీగల్ ఎయిడ్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సీజేపీ వెల్లడించింది. ఈ నేపథ్యంలో సిబల్ విరాళాన్ని ప్రకటించారు. సీజేపీ నమోదైన రాజకీయ పార్టీ కాదని, అలాంటప్పుడు నిధులు స్వీకరించడం చట్టబద్ధమేనా అనే అంశాన్ని పరిశీలించాలని ఆర్టీఐ కార్యకర్త ఎన్నికల సంఘాన్ని కోరారు.

**దీప్కేకు స్వల్ప అస్వస్థత**

అంతకుముందు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే శనివారం అస్వస్థతకు గురయ్యారు. మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లోని ఆయన నివాసంలో వైద్యులు పరీక్షించి విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇచ్చారు. దీప్కేకు రక్తపోటు స్వల్పంగా తగ్గిందని, వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నారని వైద్యులు వివరించారు. ఉదయం తన నివాసం పార్కింగ్ ప్రాంతంలో తనను కలిసేందుకు వచ్చిన కొందరితో మాట్లాడుతున్న సమయంలో ఆయన అసౌకర్యానికి గురైనట్లు తెలిపారు. ఉదయం 11.45 గంటల సమయంలో పార్కింగ్ వద్దకు వచ్చిన వారిని కలిసేందుకు కిందకు వచ్చిన దీప్కే కొద్దిసేపటికే అసహనంగా అనిపించడంతో ఇంటి వెనుక భాగానికి వెళ్లి వాంతి చేసుకున్నారు. దీప్కేను డాక్టర్ విశాల్ లహానే పరీక్షించారు. రక్తపోటు 100/60 స్థాయిలో స్వల్పంగా తక్కువగా ఉందని తెలిపారు. ప్రస్తుతం జ్వరం లేదని, విశ్రాంతి తీసుకుంటే కోలుకునే అవకాశం ఉందని లహానే వివరించారు.

**నీట్ ఎఫెక్ట్- రూ.7.5 కోట్లతో భద్రతకు టెండర్ల ఆహ్వానం**

మరోవైపు నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వివాదం నేపథ్యంలో ఎన్‌టీఏ (చీూా) పరీక్షల భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రణాళికలు రచించింది. ఇందుకోసం ప్రధాన కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయాలు, సర్వర్ గదులు, స్ట్రాంగ్‌రూమ్‌లు, ప్రశ్నపత్రాల నిల్వ కేంద్రాలకు 24 గంటల భద్రత కల్పించేందుకు సుమారు రూ.7.5 కోట్లతో టెండర్‌ను పిలిచింది. రెండేళ్ల పాటు అమలయ్యే ఈ ఒప్పందానికి ఆగస్టు 17 వరకు బిడ్లను ఆహ్వానించింది. భద్రతతో పాటు హౌస్‌కీపింగ్, సెక్యూర్ ప్రింటింగ్ (అత్యంత సురక్షితంగా ప్రశ్నపత్రాల ముద్రణ) కోసం టెండర్లను ఆహ్వానిస్తోంది.

## జంతర్ మంతర్ వేదికగా విధ్వంసానికి పాక్ ప్లాన్

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్) పోలీసులు భారీ ఉగ్రకుట్రను భగ్నం చేశారు. పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న హమిమ్ మండల్ అనే ఉగ్రవాద అనుమానితుడిని తూర్పు బర్ధమాన్ జిల్లాలో అరెస్ట్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఇటీవల జరిగిన నిరసనల్లో పోలీసుల వేషధారణలో చొరబడి అల్లర్లు సృష్టించాలనేది ఈ ఉగ్రవాద కుట్ర ప్రధాన లక్ష్యమని ఎస్టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ గౌరవ్ శర్మ తెలిపారు. అంతేకాకుండా, రాష్ట్ర ముఖ్యమంత్రి కదలికలపై నిఘా ఉంచాలని, రక్షణ లేని ప్రాంతాల వివరాలు సేకరించాలని పాకిస్థాన్ హ్యాండ్లర్లు హమిమ్‌ను ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి నిందితుడిని కోర్టు 14 రోజుల ఎస్టీఎఫ్ కస్టడీకి అప్పగించింది. మరోవైపు, హమిమ్ ప్రియురాలు అర్పితా సర్కార్‌ను శుక్రవారం జార్ఖండ్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. షాజాద్ భట్టీ గ్యాంగ్‌కు చెందిన పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరిద్దరూ ఈ కుట్రకు పాల్పడ్డారు. రాజకీయ నాయకులు, ప్రముఖులను హనీట్రాప్ చేసి, వారి నుంచి రహస్య సమాచారం రాబట్టడంలో అర్పితా సర్కార్ సిద్ధహస్తురాలని పోలీసుల విచారణలో తేలింది. రాష్ట్ర మంత్రి ఉమేష్ రాయ్ కుమారుడిని హనీట్రాప్ చేసి కిడ్నాప్ చేయడానికి, కుటుంబం నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయడానికి వారు ప్లాన్ చేశారు. నిందితుల వద్ద నుంచి బ్రిటన్, మెక్సికో దేశాలకు చెందిన అంతర్జాతీయ సిమ్ కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాకిస్థాన్ హ్యాండ్లర్లు రానా, ఉజైర్, అబిద్ జాట్, హమాద్‌లతో ఎన్‌క్రిప్టెడ్ యాప్స్ ద్వారా వీరు సంభాషణలు జరిపినట్లు ఎస్టీఎఫ్ గుర్తించింది. సోషల్ మీడియా ద్వారా రాడికలైజ్ అయిన వీరిద్దరూ గత నాలుగేళ్లుగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమై ప్రేమలో ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వీరి ఉగ్రమూలాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## బీజేపీలో ఎక్కువ మంది చందా దొంగలే

అయోధ్యలోని రామమందిరానికి సంబంధించిన విరాళాల చోరీ ఆరోపణల వ్యవహారంలో బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది కాంగ్రెస్. ఆ పార్టీలో ఉన్నవారందరూ చందా దొంగలు కాకపోవచ్చు కానీ, ఎక్కువ మంది కచ్చితంగా అధికార పార్టీలోనే ఉన్నారని పేర్కొంది. రామమందిరంలో జరిగిన ఆ చోరీ కేవలం విరాళాలకు మాత్రమే పరిమితం కాలేదని, ఇది శిలా పూజ సమయం నుంచే మొదలైందని ఆరోపించింది. ఈ మేరకు సీనియర్ కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ ఆదివారం పలు వ్యాఖ్యలు చేశారు. "నేను స్వయంగా అవధ్ ప్రాంతానికి చెందినవాడిని. 1985 - 1990 మధ్య కాలంలో ఉత్తర్?ప్రదేశ్ ప్రభుత్వంలో పర్యటక శాఖ మంత్రిగా పనిచేశాను. రామజన్మభూమి ఉద్యమాన్ని నేను చాలా దగ్గరుండి చూశాను. బీజేపీలో ఉన్నవారందరూ చందా దొంగలు అని నేను అనడం లేదు, కానీ ఎక్కువ చందా దొంగలు మాత్రం బీజేపీలోనే ఉన్నారు." "రామమందిర నిర్మాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు రామ్ లల్లా హమ్ ఆయేంగే; మందిర్ వహీం బనాయేంగే' (రామలల్లా, మేము వస్తాం- అక్కడే మందిరాన్ని నిర్మిస్తాం) అనేది నినాదంగా ఉండేది. ఆ తర్వాత ఉత్తర్?ప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, మందిరం ఎప్పుడు నిర్మిస్తారని నేను అడిగాను. దానికి బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడని సమాధానం వచ్చింది" అని ఆయన చెప్పారు. "కేంద్రంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, నేను మళ్లీ అదే ప్రశ్న అడిగాను. అప్పుడు 'ప్రస్తుతానికి వేచి చూడండి' అని సమాధానం వచ్చింది. అసలు నిజం ఏమిటంటే - అయోధ్యలో రామమందిరం నిర్మించాలని బీజేపీ ఎప్పుడూ కోరుకోలేదు. కేవలం రామమందిర సమస్యను సజీవంగా ఉంచాలని మాత్రమే భావించింది" అని ఆరోపించారు. మరో నిజమేమిటంటే బీజేపీ రామమందిరాన్ని నిర్మించలేదని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిర్మాణం జరిగిందని అన్నారు. అయితే రామమందిర నిర్మాణ సమయంలోనే లోక్‌సభ ఎన్నికలు జరిగాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మందిరం కంటే ఎన్నికలే ముఖ్యమయ్యాయని ఆరోపించారు. ఫలితంగా, ఆయన అసంపూర్తిగా ఉన్న మందిరానికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారని, ఇది అశుభకరమైన చర్య అంటూ ఆయన అభిప్రాయపడ్డారు. అసలు పూజా కార్యక్రమాలను శంకరాచార్యులే నిర్వహించి ఉండాల్సింది, కానీ వారిని ఆ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆహ్వానించలేదని ఆయన అన్నారు. ఆ మొత్తం ప్రక్రియ బాధ్యతను ప్రధాని మోదీ స్వయంగా తీసుకున్నారని, ఆలయ ట్రస్ట్‌లోని ప్రతి సభ్యుడిని కూడా ఆయన వ్యక్తిగత ఇష్టాయిష్టాల మేరకే నియమించారని ప్రమోద్ తివారీ ఆరోపించారు.

# వైభవోపేతంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

-మొదటిపేజీ తరువాయి

వేడుకున్నట్లు వివరించారు. భక్తులకు మహంకాళి అమ్మవారు దేదీప్యమానంగా దర్శనం ఇస్తున్నారు.

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించేందుకు ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆరు క్యూలైన్లను ఏర్పాటు చేసి అమ్మవారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నారు. బోనంతో వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో 2,500 మంది పోలీసులతో భద్రతను ఏర్పాటు చేశారు. 500 మంది ప్రత్యేక వాలంటీర్లు సేవలందిస్తున్నారు. బోనాల సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు.

**బోనాలకు సంబంధించి మరింత సమాచారం :**

ఇవాళ, రేపు సికింద్రాబాద్‌లో బోనాల జాతర

ఇవాళ బోనాలు, రేపు అమ్మవారి రంగం భవిష్యవాణి కార్యక్రమం

లష్కర్ బోనాలకు ఇబ్బందులు లేకుండా దేవదాయశాఖ ఏర్పాట్లు

లష్కర్ బోనాలకు వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్లు

బోనం ఎత్తుకుని వచ్చేవారికి ప్రత్యేకంగా రెండు క్యూలైన్లు

ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

శివశక్తులకు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 3 వరకు సమయం కేటాయింపు

ఇవాళ రాత్రి, రేపు రాత్రి అమ్మవారి ఫలహార బండ్ల ఊరేగింపు

భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సీపీ సజ్జనర్ : సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయన, అమ్మవారికి పట్టు వస్త్రాలు, బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన



భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర సీపీ సజ్జనర్ మీడియాతో మాట్లాడుతూ భాగ్యనగరంలో ఆషాఢ బోనాల పండుగకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉందన్నారు. ప్రస్తుతం నగరవ్యాప్తంగా ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో సాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల జాతరలు ప్రశాంతంగా ముగియగా, ప్రస్తుతం ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజా అమ్మవార్ల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని వివరించారు. భక్తుల భద్రత, రక్షణే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖ పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు.

**తొలిసారిగా ఏఐ ఆధారిత క్రౌడ్ మేనేజ్‌మెంట్**

ఉజ్జయిని మహంకాళి బోనాల వేడుకలకు దాదాపు 2,500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సీపీ సజ్జనర్ తెలిపారు. ఉత్సవాల్లో ఏటా పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని తొలిసారిగా ఏఐ ఆధారిత క్రౌడ్ మేనేజ్‌మెంట్, నిఘా వ్యవస్థను మహంకాళి ఆలయం వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అత్యాధునిక ఏఐ వ్యవస్థ ద్వారా ఆలయ పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాలతో ముఖాలను విశ్లేషించే 'ఫేషియల్ రికగ్నిషన్' సాంకేతికతను ఉపయోగిస్తున్నామన్నారు. దీనివల్ల పాత నేరస్థులు, గొలుసు దొంగలు, జేబుదొంగలను తక్షణమే గుర్తించి అప్రమత్తమయ్యే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు.

**తొక్కిసలాటలు జరగకుండా చర్యలు**

అలాగే ఆలయంలోకి వచ్చే, వెళ్లే భక్తుల సంఖ్యను క్యూ మేనేజ్‌మెంట్ ద్వారా కచ్చితంగా లెక్కిస్తామని సీపీ సజ్జనర్ పేర్కొన్నారు. ఆలయం లోపల వివిధ విభాగాలు, క్యూ లైన్లలో భక్తుల రద్దీ సాంద్రతను 'థ్రెషోల్డ్ మ్యాపింగ్' ద్వారా నిరంతరం విశ్లేషిస్తూ, పరిమితికి మించి రద్దీ పెరిగితే ముందస్తు చర్యల ద్వారా తొక్కిసలాటలు జరగకుండా నివారిస్తామని స్పష్టం చేశారు. బోనాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, తదితర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటున్నామని వివరించారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవాలని, జాతర విజయవంతంగా పూర్తయ్యేలా పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

# శిశువు ఆరోగ్యానికి తల్లిపాలు తొలి పెట్టుబడి

## ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు

ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా కిమ్స్ కడిల్స్ (కొండాపూర్) వారం రోజుల పాటు తల్లిపాల ప్రాధాన్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. తల్లిపాలపై అవగాహన పెంచడంతోపాటు తల్లులకు కుటుంబ సభ్యులు, వైద్యులు, సమాజం నుంచి అవసరమైన సహకారం అందేలా చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇప్పటికే ఫలితాలిచ్చిన విధానాలను మరింత బలోపేతం చేయడంతో పాటు వైద్యులు, కుటుంబ సభ్యులు, కార్యాలయాలు, సమాజం కలిసి తల్లులకు అండగా నిలవాల్సిన అవసరంపై అవగాహన కల్పిస్తున్నారు. తల్లిపాల విశిష్టతను ప్రజల్లో అవగాహన పెంచడానికి ఆదివారం వాక్ థాన్ చేపట్టారు.

**కుటుంబం, సమాజం బాధ్యత**

ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన తల్లిపాల అవగాహన వాక్ థాన్‌లో ప్రసూతి వైద్యులు, నియోనటాలజిస్టులు, చిన్నపిల్లల వైద్యులు, నర్సులు, లాక్టేషన్ కన్సల్టెంట్లు, ఆస్పత్రి సిబ్బంది, గర్భిణులు, చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తల్లిపాలు ఇవ్వడం తల్లి ఒక్కరి బాధ్యత మాత్రమే కాదని కుటుంబం, సమాజం కూడా అందుకు సహకరించాలని ఈ సందర్భంగా సందేశం ఇచ్చారు.

**ప్రత్యేక కార్యక్రమాలు**

వారం రోజుల పాటు గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యులకు తల్లిపాలపై శాస్త్రీయ అవగాహన కల్పించే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గర్భధారణ సమయంలో తల్లిపాలపై కౌన్సెలింగ్, శిశువుకు సరైన విధంగా పాలు పట్టించే పద్ధతులపై ప్రత్యక్ష ప్రదర్శనలు, వైద్యుల కోసం సీఎంఈ కార్యక్రమాలు, క్విజ్ పోటీలు, తల్లిపాలపై ఉన్న అపోహలను నివృత్తి చేసే ప్రత్యేక సమావేశాలు, లాక్టేషన్ అంశంపై స్కిట్ పోటీలు నిర్వహిస్తున్నారు. పుట్టిన తర్వాత తొలి ఆరు నెలలు శిశువుకు పూర్తిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువకాలం తల్లిపాలు కొనసాగించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు.

**శిశువు ఆరోగ్యానికి తల్లి పాలు తొలి పెట్టుబడి**

ఈ సందర్భంగా తెలంగాణ యూనిట్స్ నియోనటాలజీ అకడామిక్స్, రీసెర్చ్ రీజినల్ డైరెక్టర్ నియోనటాలజీ విభాగాధిపతి, కిమ్స్ కడల్స్, కొండాపూర్ డాక్టర్? అపర్ణ



మాట్లాడుతూ 'శిశువు ఆరోగ్యానికి తల్లి పాలు తొలి పెట్టుబడి. ఇవి శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచి, మెదడు ఎదుగుదలకు దోహదపడతాయి. అలాగే తల్లీబిడ్డల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తాయి. చాలామంది తల్లులు పాలు ఇవ్వాలని కోరుకున్నప్పటికీ సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అవసరం అవుతుంది. ప్రతి తల్లి ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో తన బిడ్డకు తల్లిపాలు అందించేలా సమాజంలో సహాయక వాతావరణాన్ని ఏర్పరచడమే ఈ కార్యక్రమం లక్ష్యం' అని అన్నారు.

**సరైన అవగాహన, సాధన అవసరం**

కిమ్స్ కడల్స్ లాక్టేషన్ కన్సల్టెంట్ అర్చనా రెడ్డి మాట్లాడారు. 'సరైన సమాచారం, నిపుణుల మార్గదర్శకత్వం అందితే చాలా మంది తల్లులు ఎదుర్కొనే తల్లిపాల సమస్యలను అధిగమించవచ్చు. కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది నుంచి లభించే ప్రోత్సాహం తల్లిపాల విజయవంతమైన కొనసాగింపులో కీలక పాత్ర పోషిస్తుంది. తల్లిపాలు ఇవ్వడం సహజ ప్రక్రియే అయినప్పటికీ, సరైన అవగాహన, సాధన, మద్దతు కూడా అంతే అవసరం' అని తెలిపారు.

**ప్రతి తల్లికి సమాజం అండగా**

కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఛైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ డా. బి.భాస్కర్ రావు మాట్లాడుతూ, 'తల్లిపాలు తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే అత్యంత ప్రభావవంతమైన, తక్కువ ఖర్చుతో కూడిన ప్రజారోగ్య చర్యల్లో ఒకటి. గర్భధారణ దశ నుంచి ప్రసవానంతరం వరకు ప్రతి తల్లికి సరైన మార్గదర్శకత్వం అందించడం ఆస్పత్రుల బాధ్యత. కిమ్స్ కడల్స్‌లో శాస్త్రీయ వైద్య సేవలు, నిపుణుల సలహాలు, నిరంతర అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రతి తల్లి ఆత్మవిశ్వాసంతో తల్లిపాలు ఇవ్వడానికి అవసరమైన సహకారాన్ని అందిస్తున్నాం' అని పేర్కొన్నారు. తల్లిపాలపై అవగాహన పెంపొందించడం, తల్లులు నవజాత శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రతి తల్లికి సమాజం అండగా నిలిచే వాతావరణాన్ని సృష్టించడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

## సర్‌లో భారీగా ఓటర్ల తొలగింపు?..

## తుదిదశకు వచ్చిన డ్రాఫ్ట్ జాబితా

**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఓట రు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్-2026) ఓటర్ల సర్వే డ్రాఫ్ట్ జాబితా కొలిక్కి వస్తున్నకొద్దీ దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 65 లక్షల నుంచి 70 లక్షల మం ది ఓటర్లు తగ్గే అవకాశం ఉన్నట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుతం డిజిటలైజేషన్ ప్రక్రియ శరవేగంగా జరుగుతున్నది. సీఈవో కార్యాలయం నుంచి శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు అం దిన గణాంకాల ప్రకారం 77.12 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయింది. ఇప్పటికే 44 లక్షల మంది ఓటర్లు ఇచ్చిన చిరునామాలో అందుబాటులో లేరని అధికారులు గుర్తించారు. ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు ఆగస్టు 3వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో గడువు తేదీని ఆగస్టు 10 వరకు పొడిగించారు. పది రోజు ల సమయం ఉన్నందున, ఆబ్సెంట్, షిఫ్టె డ్, డెడ్, డూప్లికేట్(ఏఎస్‌డీడీ) ఓటర్ల సం ఖ్య సులభంగా 50 లక్షల మారును దా టుతుందని, ప్రక్రియ పూర్తయ్యేసరికి ఇది 65 నుంచి 70 లక్షల వరకు చేరే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

**55 లక్షల మంది వివరాలు లేవు**

రాష్ట్రంలో 3,38,26,448 ఓటర్లుండ గా , వారికి బూత్ లెవల్ అధికారులు ఎ న్యుమరేషన్ ఫామ్‌లు(ఈఎఫ్) పంపిణీ చే శారు. శుక్రవారం వరకు 2,60,88,334 (77.12%) ఫామ్‌లను అధికారులు డిజిటలైజ్ చేశారు. ఇంకా 77,38,114 (సుమారు 22.88%) ఫామ్‌లు డిజిటలైజ్ చే యాల్సి ఉన్నది. అయితే క్షేత్రస్థాయిలో బీ ఎల్‌వోలు సేకరించిన ప్రాథమిక వివరాల ప్రకారం సుమారు 55 లక్షలకు పైగా ఓటర్ల వివరాలు అందుబాటులో లేవని తెలుస్తున్నది. ఎన్యుమరేషన్ ఫామ్‌లు అందనివా రు, ఇతర రాష్ట్రాలు/ప్రాంతాలకు వలస వె ళ్లిన ఓటర్లు, మరణించినవారు, ఇంకా వెరి ఫై చేయాల్సిన లొకేషన్ మార్పులు, నకిలీ ఓట్ల ఏకీకరణ పూర్తయితే ఈ సంఖ్య మరో 10 లక్షల నుంచి 15 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. గల్లంతవుతున్న ఓటర్లలో సగానికిపైగా (సుమారు 25 లక్ష ల మందికిపైగా) వేరే ప్రాంతాలకు లేదా ని వాసాలకు మారినవారు ఉన్నారు. సుమారు నాలుగు లక్షల మంది ఓటర్లు మరణించినట్టు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌తోపాటు రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్లలో చాలామంది సొంత ప్రాంతాల్లోనే ఓటు హకు కలిగి ఉండటానికి మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల తెలంగాణలోని ఓటరు జాబితా నుంచి వీరి పేర్లు తొలగిపోతున్నాయి. హైదరాబాద్, మేడ్చల్-మలాజిగిరి, రంగారెడ్డి వంటి పట్టణ జిల్లాల్లో నివాస స్థలాల మార్పు, వలసల శాతం అత్యధికంగా ఉండటం వల్ల, 'సర్' ప్రక్రియ పూర్తయ్యేనాటికి గల్లంతయ్యే లేదా ఏఎస్‌డీడీ జాబితాలోకి చేరే మొత్తం ఓట్ల సంఖ్య 65 లక్షల నుంచి 70 లక్షల భారీ మారును తాకుతుందని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో గ్రామీణ జిల్లాల్లో ఫామ్‌ల డిజిటలైజేషన్ దాదాపు పూర్తికావచ్చింది. యాదాద్రి భువనగిరి 94.25 శాతంతో టా ప్‌లో నిలిచింది.

## మారుతున్న రాజకీయం

-మొదటిపేజీ తరువాయి

పాదయాత్రల యుగానికి ప్రత్యామ్నాయం వచ్చిందా? తెలుగు రాష్ట్రాల్లో గత రెండు దశాబ్దాలుగా పాదయాత్రలు రాజకీయ విజయానికి కీలక వ్యూహంగా నిలిచాయి. 2003లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి చేపట్టిన పాదయాత్ర, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు నిర్వహించిన "వస్తున్నా మీ కోసం", వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన "ప్రజా సంకల్ప యాత్ర" వంటి కార్యక్రమాలు రాజకీయంగా పెద్ద మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడానికి ఇవి సమర్థమైన వేదికలుగా మారాయి.

**ఇప్పుడు ఎందుకు మారింది?**

అయితే ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియా విస్తరణతో నాయకుడు ఒక గ్రామంలో చేసిన కార్యక్రమం క్షణాల్లోనే లక్షల మందికి చేరుతోంది. దీంతో ప్రజలను కలవడానికి పాదయాత్ర ఒక్కటే మార్గం కాదనే భావన బలపడుతోంది. ఇక ప్రజల అంచనాల్లో కూడా మార్పు కనిపిస్తోంది. "ఎంత నడిచారు?" అనే ప్రశ్న కంటే "ఏం చేశారు?" అనే ప్రశ్నకు ఇప్పుడు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. ముఖ్యంగా యువత ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై నాయకుల చర్యలను గమనిస్తోంది. అందుకే రాజకీయ నాయకులు కూడా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నిరంతర ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

**కొత్త రాజకీయ ఆయుధాలు**

ఇటీవలి కాలంలో మెగా జాబ్ మేళాలు, ఉచిత వైద్య శిబిరాలు, మహిళా సంఘాలతో సమావేశాలు, రైతు అవగాహన సదస్సులు, స్కిల్ ట్రైనింగ్ క్యాంపులు, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు వంటి కార్యక్రమాలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. ఇవి ఏ ఒక్క పార్టీకి మాత్రమే పరిమితం కాకుండా వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు అమలు చేస్తున్న కార్యక్రమాలుగా మారుతున్నాయి.

**పెరుగుతున్న డిజిటల్ కమ్యూనికేషన్**

అదే సమయంలో ప్రచార విధానంలో కూడా గణనీయమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు పోస్టర్లు, భారీ బహిరంగ సభలు ప్రధాన ప్రచార సాధనాలైతే, ఇప్పుడు రీల్స్, షార్ట్ వీడియోలు, లైవ్ స్ట్రీమింగ్, డిజిటల్ కమ్యూనికేషన్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. స్థానిక స్థాయిలో చిన్న సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలతో నిరంతర సంబంధాన్ని కొనసాగించే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. అయితే రాజకీయ విజయాన్ని ఒక్క అంశంతోనే ముడిపెట్టలేమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. పార్టీ బలం, అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, ఎన్నికల సమయంలో నెలకొనే రాజకీయ వాతావరణం వంటి అనేక అంశాలు కలిసి ఫలితాలను ప్రభావితం చేస్తాయి.

**భవిష్యత్ రాజకీయాలు!**

2029 ఎన్నికల్లో మరోసారి భారీ పాదయాత్రలే ప్రధాన అస్త్రంగా మారతాయా? లేక జాబ్ మేళాలు, సేవా కార్యక్రమాలు, డిజిటల్ కమ్యూనికేషన్, ప్రజలతో నిరంతర అనుబంధమే కొత్త రాజకీయ ఫార్ములాగా నిలుస్తుందా? దీనికి సమాధానం భవిష్యత్తులోనే తేలనుంది. అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది... ప్రజలతో అనుసంధానమయ్యే పద్ధతులు మారుతున్నాయి... వాటికి అనుగుణంగా రాజకీయాలు కూడా కొత్త రూపాన్ని సంతరించుకుంటున్నాయి.

## రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు

-మొదటిపేజీ తరువాయి

శాతం సగటు లోటు నమోదైంది. ఈ 2 నెలల్లోనే 357.7 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉన్నప్పటికీ, 339.3 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే కురిసింది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రానికి ఈ ఏడాది నైరుతి రుతుపవనాల ఆగమనం ఆలస్యమైంది. వర్షానికి, వర్షానికి మధ్య తీవ్ర అంతరం ఏర్పడిన కారణంగా జూన్‌లో 12 శాతం లోటు నమోదవ్వగా, జులైలోనూ భారీగా వర్షపాత లోటు ఏర్పడుతుందని మొదట్లో అంచనా వేశారు. అనుకోకుండా ఒడిశా-బంగాల్ తీర ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుండం ఛత్తీస్‌గఢ్‌పై నుంచి ప్రయాణించడం, దానికి అనుబంధంగా ద్రోణి ఏర్పడటంతో ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై పడింది.

**అధిక వర్షపాతం ఉన్న జిల్లాలు**

24వ తేదీ తరువాత ఉత్తర భాగంలో విస్తారంగా వర్షాలు కురిశాయి. మంచిర్యాల జిల్లాలో 26 శాతం అధికంగా, జగిత్యాల 23, కామారెడ్డి 21, పెద్దపల్లి 21, మెదక్ 17, రంగారెడ్డి 17, ఆసిఫాబాద్ 15, ములుగు 7, నిర్మల్ జిల్లాలో 6 శాతం అధికంగా వర్షపాతాలు నమోదయ్యాయి.

**లోటు వర్షపాతం ఉన్న జిల్లాలు**

హనుమకొండ -45 శాతం, జనగామ -44, వరంగల్ - 37, సూర్యాపేట - 36, ఖమ్మం - 36, యాదాద్రి - 34, వనపర్తి - 30, గద్వాల జిల్లాలో - 29 శాతం లోటు వర్షపాతం కొనసాగుతోంది. జూన్ 1వ తేదీ నుంచి జులై 31 వరకు 61 రోజులకు (రెండు నెలలకు) గానూ ఇప్పటికి 33 రోజులే వర్షం పడింది. మొత్తం 621 మండలాలకు 253 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. 119 మండలాల్లో అధిక వర్షపాతం నమోదైంది. 235 మండలాల్లో లోటు, మరో 14 మండలాల్లో అధిక లోటు ఉందని అధికారులు చెబుతున్నారు.

**విస్తరిస్తున్న పంటల సాగు**

రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలతో పంటల సాగు విస్తరించింది. మొత్తం 1,32,38,446 ఎకరాలకు గానూ 85,38,203 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. పత్తి పంట సాగు మొత్తం విస్తీర్ణంలో 98 శాతానికి పెరిగింది. వరి పంట 22.86 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వానాకాలం సీజన్ ఆరంభం నుంచి వర్షాభావ పరిస్థితులు నెలకొనగా, పంటల సాగుపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో గత 10 రోజులుగా కురుస్తున్న వర్షాలతో మొలకెత్తే దశలో ఉన్న పత్తి నిలదొక్కుకుంది. చెరువులు, కుంటల్లోకి చేరిన వరద నీటితో పత్తి పంటకు మరో 2 నెలల వరకు ఎలాంటి సమస్య లేదని అధికారులు వివరిస్తున్నారు. మరోవైపు రైతులు వరి నాట్లు వేస్తున్నారు. వరి స్వల్పకాలిక రకాలు వేస్తేనే ఫలితం ఉంటుందని, పప్పు ధాన్యాలు, నూనె గింజల పంటలు సైతం పండేందుకు వీలుందని అధికారులు చెబుతున్నారు. గతేడాది ఇదే సమయానికి 89,16,058 ఎకరాల్లో పంటలు వేయగా, ఈ ఏడాది 3,77,833 లక్షల ఎకరాలు తక్కువగా ఉంది. అదే సమయంలో మరికొన్ని జిల్లాల్లో లోటు వర్షపాతం ఉంది.

## హైదరాబాద్‌లో

## పలు ప్రాంతాల్లో వర్షం

-మొదటిపేజీ తరువాయి

వర్షం కురిసింది. నగరంలోని గాంధీనగర్, కవాడిగూడ, దోమలగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పురా, నల్లకుంట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, పారడైజ్, మారేడుపల్లి, చిలకలగూడ, బేగంపేట ప్రాంతాల్లో వాన కురిసింది. వర్షం కారణంగా అనేక ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహించింది. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, మాన్‌సూన్ టీమ్స్ రంగంలోకి దిగాయి.? రోడ్లపై నిలిచిన నీటిని తొలగించే చర్యలు చేపట్టాయి. ట్రాఫిక్?కు ఎలాంటి అవాంతరాలు కలగకుండా చర్యలు తీసుకున్నాయి. ఎండగా ఉందని స్నేహితులతో బయటకు వస్తే ఒక్కసారిగా వర్షం పడటంతో గంట కాలంపాటు మెట్రో పిల్లర్ల వద్దనే తలదాచుకున్నట్లు స్థానికులు చెప్పారు.

**రోడ్లపైనే వరద నీరు ప్రవాహం**

కాగా వారం రోజుల కిందట కురిసిన వానలు నగర వాసులను ఇబ్బందులకు గురిచేశాయి. ఈ వర్షాల కారణంగా అనేక చోట్ల రోడ్లన్నీ జలమయమయ్యాయి. మరీ ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో రోడ్లపైనే వరద నీరు ప్రవహించింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్?కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పాఠశాలలు, కార్యాలయాలు విడిచే సమయం కావడంతో వారంతా ఇళ్లకు చేరేందుకు అవస్థలు పడ్డారు. కాగా హైటెక్? సిటీ ప్రాంతంలో ఏకంగా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రజలంతా నగరంలోని మెట్రో స్టేషన్లను ఆశ్రయించారు. అధిక సంఖ్యలో ప్రయాణికులు చేరడంతో ప్లాట్‌ఫారాలు రద్దీగా మారాయి. దీంతో ఒక్కసారిగా స్టేషన్లన్నీ జనంతో కిక్కిరిశాయి. ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర ప్రయాణికులతో స్టేషన్?లన్నీ కిటకిటలాడాయి. రైళ్లు వచ్చిన వెంటనే పూర్తిగా నిండిపోయాయి.

## సంపాదకీయం

# భారతీయ బహుళత్వమే నియంతృత్వం నుంచి రక్ష!

నేటి హిందూత్వ భావజాలం భారతీయ భక్తిమార్గంలోని లలితమైన బహుళత్వాన్ని, స్వేచ్ఛను తుడిచిపెడుతోంది. పాశ్చాత్య మతాలలోని 'ప్రభువు' భావనను అరువు తెచ్చుకుని, ఒక సర్వాధికారిని, ఒక నియంతను ఆరాధించే సంస్కృతిని హిందూ సమాజంలోకి చొప్పిస్తోంది. దేవుడిని సైతం ఒక రాజకీయ పాలకుడిగా, అధికార కేంద్రంగా మార్చే ప్రక్రియ ఇది.దేవానాంప్రియ తన సామ్రాజ్యంలో ఉన్న ఆటవిక తెగలను (గిరిజనులను) అనునయిస్తున్నాడు. అదే సమయంలో తన వద్ద ఉన్న శక్తిని (శిక్షించే అధికారాన్ని) వారికి గుర్తుచేస్తున్నాడు. జాతీయ రాజ్యం ఏర్పాటులోనే నియంతృత్వానికి సంబంధించిన బీజాలు అంతర్గతంగా ఉన్నాయి. అయితే, భారతదేశంలో శతాబ్దాలుగా వర్ధిల్లిన స్థానిక సంప్రదాయక బహుళత్వం ఆ నియంతృత్వాన్ని ఒక పెద్ద వృక్షంగా ఎదగకుండా అడ్డుకుంటూ వచ్చింది. జాతీయవాదం, జాతీయ రాజ్యం అనేవి కాలక్రమేణా కేంద్రీకృత నియంతృత్వానికి దారితీస్తాయని రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి వారు స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనే గుర్తించి హెచ్చరించారు. గాంధీ కూడా ఈ ప్రమాదాన్ని గ్రహించి, బహుళత్వాన్ని జాతీయవాదంతో మిళితం చేయడానికి ప్రయత్నించారు. భారత రాజ్యాంగం పౌరులకు జీవించే హక్కు, మాట్లాడే హక్కు వంటి ప్రాథమిక హక్కులను హామీ ఇచ్చింది. కానీ, జాతీయ రాజ్యానికి భౌగోళిక సరిహద్దులు ఎంత ముఖ్యమో, పౌరుల హక్కులపై రాజ్యానికి ఉండే నియంత్రణకూ అంతే బలమైన సరిహద్దులు ఏర్పడ్డాయి. ఆ సరిహద్దుల పేరే 'ప్రివెంటివ్ డిటెన్షన్ లా' (నిరోధక నిర్బంధ చట్టం). భౌతికశాస్త్రంలో 'బ్లాక్ హోల్'లో సర్వ భౌతిక సూత్రాలు ఎలాగైతే విఫలమవుతాయో, ఈ ప్రివెంటివ్ డిటెన్షన్ పరిధిలోకి వచ్చాక పౌరులకు రాజ్యాంగం ఇచ్చిన అన్ని ప్రాథమిక హక్కులు పోతాయి. సాధారణ చట్టాల ప్రకారం ఒక వ్యక్తిని అరెస్టు చేసినప్పుడు లభించే కనీస రక్షణలు కూడా ఇందులో ఉండవు. రాజ్యాంగంలోని ఈ నిబంధనల నుంచి పుట్టిన సంతానమే నేటి ఉపా (ఖ్యూాూ) వంటి నల్ల చట్టాలు. న్యాయస్థానాలు, ప్రభుత్వాలు చేతులు కలిపి ప్రజల హక్కులను నిరాకరించడం భారత చరిత్రలో కొత్తేమీ కాదు. కానీ, నేడు పౌర సమాజంలో పెరిగిన హిందూత్వ భావజాలం, హిందూ జాతీయవాదం ఇటువంటి ప్రజావ్యతిరేక చట్టాలకు, రాజ్య హింసకు పౌరుల నుంచే ఒక విస్తృతమైన 'సమ్మతి' (జశీఅంవత్) లభించేలా చేస్తున్నాయి. అసలైన ప్రమాదం ఇక్కడే పొంచి ఉంది. అంబేద్కర్, నెహ్రూలతో సహా ఆధునిక భారత నిర్మాతలంతా కేంద్రీకృత రాజ్యాన్ని గత సమాజంలోని మూర్ఖత్వాలు, సంకుచితత్వాలు, భూస్వామ్య దొరతనం, కులతత్వం నుంచి లభించే విముక్తిగా భావించారు. ఆ విముక్తి కోసమే వారు కేంద్రీకృత రాజ్యాన్ని బలపరచాలని నమ్మారు. ఆ రాజ్యాన్ని నిలపడం కోసం, దేశ సమగ్రత కోసం అవసరమైతే పౌరుల హక్కులను కుదించవచ్చని వారు భావించారు. దాని ఫలితమే రాజ్యాంగంలో నిర్బంధ చట్టాలకు చోటు దక్కడం. దీనివల్ల భారతదేశంలో ప్రభుత్వాలు అనేకసార్లు పేదలు, మైనారిటీల పట్ల వివక్షాపూరితంగా వ్యవహరించాయని మేధావులు, జర్నలిస్టులు నిరంతరం స్పష్టం చేస్తూనే ఉన్నారు. రాజ్యం రహస్యంగా హక్కులను హరించడం ఒక ఎత్తయితే, ఇప్పుడు పౌర సమాజంలోనే ఆ హక్కులు హరించడాన్ని సమర్థించేలా ఒక ఉన్మాద భావజాలం వ్యాప్తి చెందడం పెద్ద విషాదం. భారతదేశ ఆత్మ నిలబడింది ఇక్కడి వైవిధ్యంలో. మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక చరిత్రను పరిశీలిస్తే, భారతీయ భక్తి మార్గం దేవుడిని ఒక సర్వాధికారిగా చూడలేదు. ఇక్కడ దేవుడు స్నేహితుడు (సఖుడు), ప్రియుడు, బిడ్డ, ఆఖరికి వాదనకు దిగే ఒక తోటివాడిగా కనిపిస్తాడు. భగవంతుడితో పౌరుడికి ఉండే సంబంధం స్వేచ్ఛతో కూడుకున్నది. కానీ, పాశ్చాత్య ప్రొటెస్టెంట్ లేదా అబ్రహామిక్ మత భావనలలో 'ప్రభువు' అనే భావన ప్రధానమైనది. అక్కడ దేవుడంటే సర్వశక్తిమంతుడు, ఆజ్ఞలు జారీ చేసేవాడు, భయపడి లొంగిపోవాల్సిన ఒక పాలకుడు స్వేచ్ఛను భరించలేని ప్రజలు నియంతను ఆశ్రయించే అవకాశం ఉంటుందని ఎరిక్ ఫ్రామ్ అనే తత్వవేత్త చెప్పారు. నేటి హిందూత్వ భావజాలం భారతీయ భక్తి మార్గంలోని ఈ లలితమైన బహుళత్వాన్ని, స్వేచ్ఛను పూర్తిగా తుడిచిపెడుతోంది. ఇది పాశ్చాత్య మతాలలోని 'ప్రభువు' భావనను అరువు తెచ్చుకుని, ఒక సర్వాధికారిని, ఒక నియంతను ఆరాధించే సంస్కృతిని హిందూ సమాజంలోకి చొప్పిస్తోంది. దేవుడిని సైతం ఒక రాజకీయ పాలకుడిగా, అధికార కేంద్రంగా మార్చే ప్రక్రియ ఇది. దీనివల్లే స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ఉన్న 'అన్ని మతాలు, సంస్కృతుల సమ్మేళనం' అనే స్పృహ నేడు వెటకారానికి గురవుతోంది. ఒకే చట్టం, ఒకే మతం, ఒకే ధర్మం, ఒకే రాజ్యం అనే ఏకశిలా మూస ఆలోచనలకు ప్రాధాన్యం పెరుగుతోంది. రాజ్యం కేంద్రీకృతమయ్యేకొద్దీ పౌరుడి హక్కులు ఎలా నలిగిపోతాయో అర్థం చేసుకోవడానికి మన ప్రాచీన రాజకీయ చారిత్రక పరిణామ క్రమమే ఉదాహరణ. మొదటవెలసిన మౌర్య సామ్రాజ్యం ఒక బలమైన కేంద్రీకృత మహా సామ్రాజ్యం. ఆ కాలానికి చెందిన కౌటిల్యుని 'అర్థశాస్త్రం' ప్రకారం... రాజ్యాన్ని నిలపడమే అన్నిటికంటే ప్రధాన లక్ష్యం. అక్కడ ధర్మం కంటే రాజ్యాధికారానిదే పైచేయి. అందుకే, వర్ణ వ్యవస్థలో ఉన్నత స్థానంలో ఉన్న బ్రాహ్మణుడు సైతం రాజద్రోహానికి లేదా రాజధిక్కారానికి పాల్పడితే అతనికి మరణ శిక్ష విధించవచ్చని అర్థశాస్త్రం నిర్దేశించింది. ఇంక సామాన్యుడి పరిస్థితి చెప్పనక్కర్లేదు. ఈ వ్యవస్థలో పౌరుడి కంటే సామ్రాజ్య రక్షణే పరమావధి కాబట్టి, ఇందులో ఒక రకమైన 'మత్స్య న్యాయం' (రాజ్యాధికార బలం) అంతర్లీనంగా చట్టబద్ధమైంది. కానీ, మౌర్య సామ్రాజ్య పతనం తర్వాతి కాలంలో విస్తరించిన గ్రామీణ సమాజాలు, చిన్న చిన్న రాజ్యాల నేపథ్యంలో రూపుదిద్దుకున్న ధర్మశాస్త్రాలు, మనుస్మృతి వంటి స్మృతి గ్రంథాలు దీనికి భిన్నమైన వైఖరిని ప్రదర్శించాయి. ఈ గ్రంథాలలో వర్ణ/ కుల వివక్షలు, సామాజిక అసమానతలు తీవ్రంగా ఉన్న మాట నిజమే అయినప్పటికీ, ఇవి కేంద్రీకృత రాజ్యాధికార బలాన్ని లేదా 'మత్స్య న్యాయాన్ని' పూర్తిగా వ్యతిరేకించాయి. 'రాజు కంటే ధర్మమే గొప్పది' అని ఇవి స్పష్టం చేశాయి. ఈ స్మృతి గ్రంథాలు ఆర్థిక నేరాలలో కింది వర్ణాల కంటే, సమాజంలో ఎక్కువ బాధ్యత కలిగి ఉండాల్సిన బ్రాహ్మణుడికి, క్షత్రియుడికే ఎక్కువ శిక్షలను విధించాయి. చదువు జ్ఞానం ఉన్న శిష్ట వర్గాలనే ఇటువంటి నేరాలలో తీవ్రంగా శిక్షించాలని మనువు భావించాడు. నేటి పరిస్థితి దీనికి పూర్తి విరుద్ధం. అంటే చారిత్రకంగా చూస్తే, కేంద్రీకృత మహా సామ్రాజ్యాల కాలంలోనే (అర్థశాస్త్ర కాలంలో) రాజ్య రక్షణ పేరిట హక్కుల్ని హరించడం తీవ్రంగా ఉండేది. అలాగే ప్రజల హక్కుల గురించి మాట్లాడే నేటి ఆధునిక కేంద్రీకృత రాజ్యంలో మరింత తీవ్రమైన హక్కుల హరణ కనిపిస్తోంది. ఉమ్మడి పౌర స్మృతి పేరుతో గిరిజనుల మైనారిటీల ప్రత్యేక హక్కులను హరించే ప్రమాదం ఉందని, ఒకే ఒక సంస్కృతిని ఎప్పటిలాగే రుద్దే ప్రమాదం ఉందని అందరూ భయపడుతున్నారు. నేటి గ్లోబల్ మెగా నాగరికతల ప్రపంచంలో, జాతీయ రాజ్యం కోసం అమాయకులను బలి చేయడం కూడా అభివృద్ధి పేరుతో, దేశభక్తి పేరుతో ఆమోదం పొందుతోంది. మతం, సంస్కృతి అనే పదాలు దానికి పౌర సమాజంలో సమ్మతిని పెంచుతున్నాయి. ఈ కేంద్రీకృత రాజ్యానికి, ధనస్వామ్యానికి (ఝుజూఊఝుశ్రీఱంఎ) నేడు విడదీయరాని బంధం ఏర్పడింది. 17వ శతాబ్దానికి చెందిన నీలకంఠ దీక్షితులు తన 'కలివిడంబనం' అనే గ్రంథంలో-- ఆధ్యాత్మికత, దేవుడు కూడా వ్యాపారమయం కావడం, ధనస్వామ్యానికి మితిమీరిన ప్రాధాన్యం రావడం పట్ల అప్పట్లోనే భయాన్ని వ్యక్తపరిచారు. అది యూరోపియన్ల వ్యాపార సంస్కృతి మన దేశాన్ని ఆక్రమిస్తున్న తొలినాళ్ల తరుణం. నేడు ఆశిష్ నంది చెప్పినట్లు-- భారతదేశం అమెరికాకు ఒక సాంస్కృతిక మురికివాడగా మారుతోంది. మన జాతీయ రాజ్యం, మన సంస్కృతి అంతకంటే పెద్దదైన పాశ్చాత్య ప్రొటెస్టెంట్ క్రైస్తవ నిర్మాణానికి (అధికార కేంద్రాల ఆరాధనలో, ఏకశిలా రూపంలో) ఒక నకలుగా మారుతున్నాయి. నిర్బంధ చట్టాల ద్వారా జాతీయ రాజ్యం అనే వ్యవస్థ నెరపబోయే నియంతృత్వం గురించి ఆనాడే రాజ్యాంగ పరిషత్తులో మహావీర్ త్యాగి వంటి స్వాతంత్ర్య సమరయోధులు వ్యక్తపరిచిన భయాలు నేడు నిజమవుతున్నాయి. మనుస్మృతి చెప్పే అంతర్గత సామాజిక అసమానతలను అధిగమిస్తూనే, కేంద్రీకృత రాజ్య నియంతృత్వం నుంచి భారతీయ ఆత్మ అయిన బహుళత్వాన్ని కాపాడుకోవడమే నేడు మన ముందున్న ఏకైక మార్గం.

# కొత్త ఆశలు రేపిన కుర్రకారు..!



కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళన ఒక పాఠాన్ని నేర్పింది. 79 సంవత్సరాల ప్రజాస్వామిక రాజకీయాలలో భారతీయ రాజకీయ పార్టీలు ఎన్నడూ నేర్పని పాఠమది. ఈ ఏడాది వేసవి కాలంలో సదరు 'పాఠం' ప్రథమ సూచనలు సూక్ష్మంగా దృగ్గోచరమయ్యాయి. ఉద్యమాలు, పోరాటాల ద్వారా రాజకీయపార్టీలు మార్పును తీసుకువస్తాయని చరిత్ర ఇప్పటివరకు మనకు నేర్పింది. ఆ పాఠం ఇప్పటికీ ఒక సత్యం. వలసపాలన నుంచి భారత్‌ను విముక్తం చేసే ఉద్యమానికి భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం వహించింది. స్వాతంత్ర్య విజయం సాధించింది. భారత గణతంత్ర రాజ్యాన్ని వ్యవస్థాపించింది. దశాబ్దాలపాటు వరుసగా ఎన్నికలలో విజయాలు సాధించింది. రాజ్యాంగబద్ధ పాలన, లౌకికవాదం, రిజర్వేషన్లు, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, స్వతంత్ర కేంద్ర బ్యాంకు, అధికారాల బదిలీ, ఆర్థిక వనరుల పంపిణీ మొదలైన వాటితో భారత ప్రజాస్వామ్యానికి సుదృఢ పునాదులు నిర్మించింది. ప్రాంతీయ పార్టీలు-- ద్రావిడ పార్టీలు వీటికొక ఉదాహరణ. ఆయా రాష్ట్రాల ఎన్నికల్లో విజయాలు సాధిస్తూ రాష్ట్ర ప్రజల మాతృభాషకు, రాష్ట్ర హక్కులకు, సాంస్కృతిక అస్తిత్వానికి, భూ సంస్కరణలు మొదలైన వాటికి ప్రాధాన్యమిస్తూ వస్తున్నాయి. లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో జరిగిన ఉద్యమం కేంద్రంలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చి పౌర స్వేచ్ఛలకు రాజ్యాంగబద్ధ రక్షణలు కల్పించింది. ఆల్ అసోం స్టూడెంట్స్ యూనియన్ మూవ్‌మెంట్ దేశ సరిహద్దుల వెలుపల నుంచి అక్రమంగా జరుగుతున్న వలసలను అరికట్టే చట్టాల నిర్మాణానికి దారితీసింది. భారతదేశ పరిపాలనలో ప్రధాన మార్పులు అన్నిటినీ రాజకీయ పార్టీలే ఉద్యమాలు, పోరాటాలు, ఎన్నికల ద్వారా సాధించాయి. కాక్రోచ్ జనతా పార్టీ సంప్రదాయకమైన రీతి రివాజుల ప్రకారం ఒక రాజకీయ పక్షం కాదు. అభిజిత్ దీప్కే అనే ఒక యువకుడి ఆగ్రహపూరిత ప్రతిస్పందన నుంచి సీజేపీ ఉద్భవించింది. ఉన్నత న్యాయవ్యవస్థలోని ఒక పెద్ద మనిషి చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్య అభిజిత్‌కు, ఆయన స్నేహితులకు మనస్తాపం కలిగించింది. ఇన్‌స్టాగ్రామ్ మాధ్యమంగా అభిజిత్ ఒక డిజిటల్ వేదికను ప్రారంభించి 'కాక్రోచ్‌లు అన్నీ సంఘటితమయితే ఏం జరుగుతుంది?' అని ప్రశ్నించారు. 'నిరుద్యోగులు, బద్ధకస్తులు నిరంతరం ఆన్‌లైన్‌లో ఉండేవారు, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను వృత్తిపరమైన అవగాహనతో నిశితంగా విశ్లేషించగలవారు ఎవరైనా ఈ డిజిటల్ సమూహంలో చేరవచ్చని ఆయన ఆహ్వానించారు. విద్యార్థులు, స్కాలర్లతో సహా ఈ అసాధారణ అర్హతలు ఉన్నవారు అసంఖ్యాకంగా ఉన్నారు. ఉద్యోగం లేదా వృత్తితో నిరంతరం ఆన్‌లైన్‌లో ఉంటూ, సమస్యలపై అవగాహనతో వాదించగల ప్రతిభాపాటవాలు గలవారూ చాలామంది ఉన్నారు. వీరిలో కళాకారులు, ఉపాధ్యాయులు, డాక్టర్లు, నర్సులు, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, పాత్రికేయులు, జూనియర్ ప్రభుత్వోద్యోగులు తదితర గౌరవనీయ స్త్రీ పురుషులు సంఖ్యానేకంగా ఉన్నారు.

కాక్రోచ్ జనతా పార్టీకి ఒక వ్యవస్థాపక నాయకుడు ఉన్నారు, అధికార ప్రతినిధులు ఉన్నారు. పట్టుదల, ధైర్యసాహసాలు ఉన్నాయి. అంతకుమించి మరేవీ లేవు. సీజేపీకి సంస్థాగత నిర్మాణం లేదు, సభ్యత్వం లేదు. అధికారికంగా నమోదు కాని పార్టీ అది. విధానాల ప్రకటనా జరగలేదు. ఒక రాజకీయ పక్షానికి ఉండే లక్షణాలు ఏవీ దానికి లేవు. అయినప్పటికీ 35 రోజుల నిరసనతో ఇద్దరు కేంద్ర కేబినెట్ మంత్రులు తమతో సంప్రదింపులు జరిపేలా ఒత్తిడి తెచ్చింది. తాము లక్ష్యంగా చేసుకున్న మంత్రి రాజీనామాను సాధించింది. నిరసనకారులపై ప్రభుత్వ కేసులను ఉపసంహరింప జేయడంలో సఫలమయింది. ప్రభుత్వం నుంచి లిఖిత పూర్వక హామీలు పొందింది. ఇదంతా మున్నెన్నడూ జరగనిది.

నేను మొట్టమొదటనే చెప్పినట్టు రాజకీయ పార్టీలకు అతీతమైన అటువంటి రాజకీయ ప్రదేశం 2026లో తమిళనాడులో కనిపించింది. సినీ నటుడు జోసెఫ్ విజయ్ 2024 ఫిబ్రవరిలో ఒక రాజకీయ పార్టీ (తమిళగ వెట్రి కళగం--టీవీకే)ను స్థాపించారు. అయితే అది ఒక క్రమబద్ధమైన రాజకీయ పార్టీ స్వరూప స్వభావాలను సంతరించుకోలేదు; అది ఒక అవ్యవస్థిత అభిమానుల సంఘంగా మాత్రమే ఉన్నది. ఈ అభిమానుల సంఘం సభ్యులే వివిధ స్థాయిలలో టీవీకే కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఉన్నారు. సంప్రదాయక రాజకీయ వివేకానికి విరుద్ధ పద్ధతులలో అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేశారు. కులం, మతం, జెండర్, కుటుంబ వారసత్వాలు, ఆస్తులు మొదలైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఆ ఎంపిక జరిగింది. 234 మంది అభ్యర్థులలో 200 మందికి ప్రచార వ్యయాలకు అవసరమైన సొమ్ము కనీసంగా కూడా లేదు.

నిజానికి వారు ప్రచారమనేదే చేయలేదు. టీవీకే అభ్యర్థులలో చాలామంది తాము పోటీ చేసే నియోజకవర్గ ప్రజలకు పూర్తిగా అపరిచితులు. పోలింగ్ బూత్ ఏజెంట్లు గానీ, పోలింగ్ ఏజెంట్లు గానీ, కౌంటింగ్ ఏజెంట్లు గానీ వారికి కనీస సంఖ్యలో కూడా లేరు. విజయ్ రోడ్ షోలు నిర్వహించారు. కొన్ని సమావేశాలలో ప్రసంగించారు. ఓటర్లు పట్టించుకున్నదల్లా 'విజయ్', ఆయన పార్టీ ఎన్నికల చిహ్నమైన 'విజిల్' మాత్రమే. అయితే సోషల్ మీడియా ద్వారా విజయ్, ఆయన పార్టీ ప్రజలకు సన్నిహితమయ్యారు. ప్రతి చోటా, ప్రతి కుటుంబంలోను విజయ్ గురించి మాట్లాడుకున్నారు. అన్నివిధాలా బలోపేతమైన ప్రత్యర్థి పక్షాలు డీఎంకే, అన్నా డీఎంకేలను ఎదురొడ్డి టీవీకే 108 స్థానాలలో విజయం సాధించింది. 35శాతం ఓట్లను కైవసం చేసుకున్నది.

టీవీకే విజయాన్ని ఏ రాజకీయ పార్టీ ఊహించలేదు. ఏ రాజకీయ నాయకుడూ కలలోనైనా అనుకోలేదు. ఏ పాత్రికేయుడూ పొరపాటున కూడా అభిప్రాయపడలేదు. ఓటర్ల సర్వేలు నిర్వహించే నిపుణులలో ఏ ఒక్కరూ సూచనమాత్రంగానైనా చెప్పలేదు. తమిళనాడులో ఆ అద్భుత రాజకీయ మార్పును, రాజకీయ పార్టీలతో నిమిత్తం లేకుండా పౌరులే సాధించారు. టీవీకే గెలుపు పౌర వివేకానికి విజయం. పరస్పర పరిచయం లేని, ఒకరితో ఒకరు మాట్లాడుకోని ఓటర్లు ఒకే తీరున ఓటు వేసి రాజకీయ మార్పు తీసుకువచ్చారు. ప్రభవిస్తోన్న కొత్త పౌర చైతన్యంలో అటువంటి వినూత్న రాజకీయ పరివర్తనలు అసాధ్యమేమీ కాదు. తమిళనాడులో ఎన్నికల ఫలితాల అనూహ్య పరిణామాన్ని, జంతర్ మంతర్ నిరసన పర్యవసానాలను రాజకీయ పార్టీలు నిష్పాక్షికంగా పరీక్షించాలి. సువ్యవస్థిత రాజకీయ పార్టీలు కాలం చెల్లిపోయినవిగా కాకపోవచ్చు. కానీ, హై కమాండ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ, జనరల్ కౌన్సిల్, మహాసభ, సభ్యత్వం, పార్టీ సంస్థాగత ఎన్నికలు మొదలైనవి అనవసరమైనవి అవుతాయి. 'ఓటు బ్యాంకు' అనే పదం మటుమాయం కావచ్చు. మొబైల్ ఫోన్, ట్విటర్ (ఎక్స్), ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ పుణ్యమా అని మౌనాన్ని వీడిన పౌరులు ఇప్పుడు భయసంకోచాలకు పూర్తిగా స్వస్తి చెప్పినట్టు కనిపిస్తోంది. పోలీసులు, లాఠీలు, టియర్ గ్యాస్, తుపాకులు, అరెస్టులు, నిర్బంధాలు యువజనులను ఇంకెంత మాత్రం భయపెట్టడం లేదు. వయోజనులు, సీనియర్ పౌరులూ యువతనే అనుసరించడం ఖాయం. రాజకీయ పార్టీలకు అతీతమైన రాజకీయ ప్రదేశం మరింత విస్తృతమవాలని నేను కోరుకుంటున్నాను. జెన్--జీ, ఇతర నిరసనకారుల ఎదుట అతి ముఖ్యమైన కర్తవ్యాలు కొన్ని ఉన్నాయి: తొలుత విశ్వవిద్యాలయాలను మధ్యయుగాల మనస్తత్వాలు, సంస్కరణ వ్యతిరేక ధోరణుల నుంచి విముక్తం చేయాలి; కొంతమంది వ్యక్తులు ధర్మం, సంస్కృతి పేరిట ఇతరుల వ్యక్తిగత స్వేచ్ఛను నియంత్రించే మోరల్ పోలీసింగ్‌కు, పోలీసుల క్రూర పద్ధతులకు, బజరంగ్‌దళ్ లాంటి సంస్థలకు వ్యతిరేకంగా పోరాడాలి; స్థానిక రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, ఆసుపత్రులు, రేషన్ దుకాణాలు, స్థానిక స్వపరిపాలనా సంస్థలు మొదలైన వాటిలో అవినీతిపై పోరాడాలి. మేలైన, మెరుగైన మార్పు ప్రతిదీ సుసాధ్యమేనన్న భావన జంతర్ మంతర్ ఆందోళన అనంతరం కలుగుతోంది.

# బోనాలు... తెలంగాణ సంస్కృతికి ప్రతీక



పండుగలు కేవలం ఆనందాన్ని పంచే సందర్భాలు మాత్రమే కావు. అవి ఒక సమాజం చరిత్రను, సంస్కృతిని, విశ్వాసాలను, జీవన విధానాన్ని తరతరాలకు అందించే సజీవ సంప్రదాయాలు. అలాంటి సంప్రదాయాల్లో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, హైదరాబాద్ నగర ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెప్పే పండుగ ఆషాఢ బోనాలు. ఇది ఒక మతపరమైన ఉత్సవం మాత్రమే కాదు. భక్తి, సంస్కృతి, స్త్రీశక్తి, సామాజిక ఐక్యత, ప్రజల విశ్వాసం, తెలంగాణ అస్తిత్వం-- ఈ ఆరు విలువల సమ్మేళనం. తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన ఈ పండుగ నేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సాంస్కృతిక వేడుకగా ఎదిగింది.

హైదరాబాద్ ఒక విశ్వనగరం. ప్రపంచంలోని అనేక దేశాల ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికత, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ పెట్టుబడులతో పాటు తన సాంస్కృతిక మూలాలను సజీవంగా నిలబెట్టుకున్న అరుదైన నగరం హైదరాబాద్. చార్మినార్ వైభవం, గోల్కొండ చరిత్ర, భాగ్యనగర ఆత్మ-- ఇవన్నీ బోనాల సందర్భంగా మరింత సజీవంగా కనిపిస్తాయి. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం నుంచి లాల్‌దర్వాజ, అక్కన్న మాదన్న దేవాలయం, గోల్కొండ ఎల్లమ్మ, బల్కంపేట ఎల్లమ్మ, కట్టమైసమ్మ, పోచమ్మ, పెద్దమ్మ ఆలయాల వరకూ ప్రతి వీధి భక్తి పారవశ్యంతో కళకళలాడుతుంది. ఇది కేవలం ఉత్సవం కాదు; హైదరాబాద్ తన మూలాలను మరువలేదని ప్రపంచానికి చెప్పే గొప్ప ప్రకటన. 1813 ప్రాంతంలో హైదరాబాద్‌లో ప్లేగు వ్యాధి విజృంభించినప్పుడు ప్రజలు అమ్మవారిని ప్రార్థించి, వ్యాధి నివారణ అనంతరం కృతజ్ఞతగా బోనం సమర్పించారనే కథనం ప్రచారంలో ఉంది. కాలక్రమేణా అది ఒక కుటుంబ ఆచారం నుంచి సమాజ ఉత్సవంగా, తదుపరి తెలంగాణ సాంస్కృతిక గుర్తింపుగా రూపాంతరం చెందింది. 'బోనం' అంటే భోజనం. కానీ దాని వెనుక ఉన్న భావం అంతకంటే గొప్పది. తల్లి తన బిడ్డకు ప్రేమతో అన్నం పెట్టినట్లే, భక్తుడు అమ్మవారికి కృతజ్ఞతతో నైవేద్యం సమర్పించడం.

ఈ పండుగలో మహిళల పాత్ర అత్యంత విశిష్టమైనది. తలపై బోనం మోసుకుని అమ్మవారికి సమర్పించే ప్రతి మహిళలో భక్తి మాత్రమే కాదు, కుటుంబానికి, సమాజానికి ఆధారమైన శక్తి ప్రతిఫలిస్తుంది. తెలంగాణ సంస్కృతిలో స్త్రీకి ఉన్న గౌరవాన్ని బోనాలు అత్యంత అందంగా ఆవిష్కరిస్తాయి. పోతురాజు వీరనృత్యం ధైర్యానికి ప్రతీక. రంగం భవిష్యత్తుపై ప్రజల విశ్వాసానికి ప్రతీక. ఘటాల ఊరేగింపులు సామూహిక భక్తికి ప్రతీక. డప్పుల మోత తెలంగాణ జానపద సంస్కృతికి ప్రతిధ్వని. ఈ సంప్రదాయాలన్నీ కలిసి బోనాలను ప్రపంచంలోనే ప్రత్యేకమైన ప్రజా సాంస్కృతిక ఉత్సవంగా నిలబెడుతున్నాయి. బోనాల గొప్పతనం భక్తిలో మాత్రమే కాదు, సమాజాన్ని ఒక్క తాటిపైకి తీసుకురావడంలో కూడా ఉంది. కులం, మతం, భాష, ప్రాంతం అనే భేదాలు లేకుండా లక్షలాది మంది ఈ ఉత్సవంలో పాల్గొంటారు. ఇదే హైదరాబాద్ గంగా--జమున తహజీబ్‌కు ప్రతీక. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ బలం అయితే, హైదరాబాద్‌లో బోనాలు దానికి సజీవ రూపం. నేటి తరానికి బోనాలు ఒక సాంస్కృతిక పాఠశాల. ఆధునికతను స్వీకరిస్తూనే సంప్రదాయాలను ఎలా కాపాడుకోవాలో ఈ పండుగ నేర్పుతుంది. మూలాలను మరచిపోయిన సమాజం తన భవిష్యత్తును నిర్మించుకోలేదనే విషయాన్ని గుర్తు చేస్తుంది. బోనాల పండుగకు దేశ విదేశాల నుంచి వచ్చే సందర్శకులు తెలంగాణ జానపద కళలు, ఆలయ సంప్రదాయాలు, స్థానిక ఆహార సంస్కృతి, హస్తకళలను ఆస్వాదిస్తున్నారు. వేలాది చిన్న వ్యాపారులు, కళాకారులు, పూల వ్యాపారులు, చేతివృత్తిదారులకు ఈ పండుగ జీవనోపాధిని కల్పిస్తోంది.

ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం బోనాల మహోత్సవాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, పారిశుధ్యం, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, అగ్నిమాపక సౌకర్యాలు, ప్రజా రవాణా ఏర్పాట్లను సమన్వయంతో అమలు చేస్తున్నాం. ప్రభుత్వం, పోలీసులు, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, విద్యుత్, ఆరోగ్య, రవాణా తదితర శాఖలు సమష్టిగా పనిచేస్తూ భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రిగా నాకు బోనాలు ఒక పరిపాలనా కార్యక్రమం మాత్రమే కాదు. తెలంగాణ ఆత్మను ప్రపంచానికి పరిచయం చేసే సాంస్కృతిక బాధ్యత. ప్రతి భక్తుడు ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకోవడం, ప్రతి ఆలయంలో ఉత్సవాలు వైభవంగా జరగడం, ప్రతి పౌరుడు సురక్షితంగా ఉండడం మా ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యం. బోనాలు మనకు ఒక శాశ్వత సందేశాన్నిస్తాయి-- అభివృద్ధి అంటే కేవలం ఎత్తైన భవనాలు, విశాలమైన రహదారులు, ఆధునిక మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు; మన సంస్కృతిని, సంప్రదాయాలను, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భావితరాలకు అందించడం కూడా. హైదరాబాద్ ఎంత ఆధునిక మహానగరంగా ఎదిగినా, దాని హృదయం మాత్రం అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ సంస్కృతీ సుగంధంతో పరిమళిస్తుంది. అదే బోనాల మహిమ. అదే హైదరాబాద్ ఆత్మ. అదే తెలంగాణకు గర్వకారణం.

# ప్రజా సేవకు పదవులు అవసరం

**ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే లక్ష్యం**
**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్**
**చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ప్రజలకు ప్రతి ఆపద సమయంలో అండగా నిలుస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా విశ్వాసాన్ని చూరగొంటున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని ఆమనగల్ పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలోనీ కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన వివిధ మండలలలోని గ్రామాలకు చెందిన ప్రజలు,ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు మర్యాద పూర్వకంగా కలిసి తమ తమ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాలను అందజేశారు,ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న వివిధ సామాజిక అవసరాలు,పేద కుటుంబాల ఇబ్బందులు, విద్య,వైద్య సహాయం, అత్యవసర ఆర్థిక సహాయం, గ్రామాభివృద్ధికి సంబంధించిన త్రాగునీటి వాటర్ ప్లాంట్ల నిర్మాణాలు, దేవాలయాల అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి తన సహకారంతో గ్రామాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు,ప్రజల వినతులను స్వీకరించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమస్యల స్వరూపాన్ని తెలుసుకుని, సాధ్యమైనంత మేరకు తన సొంత నిధులతో పాటు ఐక్యత ఫౌండేషన్ ద్వారా సహాయం అందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు భరోసా కల్పించారు,

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నా వంతు చేయూత అందించడమే నా బాధ్యత, ప్రతి సమస్యకు సాధ్యమైన పరిష్కారం చూపడమే నా ధ్యేయం, ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం ఎప్పటికప్పుడు వారి మధ్య ఉంటూ, చేతనైన ప్రతి సహాయం అందిస్తాను, ప్రజల సంతోషమే నాకు నిజమైన సంతృప్తి, వారి ఆశీర్వాదాలే నాకు అతిపెద్ద బలం.అని అన్నారు,ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి, నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాల అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తూ సమాజానికి అండగా నిలుస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవా తత్వాన్ని ఈ సందర్భంగా ప్రజలు అభినందిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలోపలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, యువకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్య పరిరక్షణతో ఐక్యత ఫౌండేషన్ స్వచ్ఛ జలధార




**ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రాగునీటి ట్యాంకిల పరిశుభ్రతకు ప్రాధాన్యత**
**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలంలోని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి నిల్వ ట్యాంకులను పరిశుభ్రపరిచి ప్రజలకు అందుబాటులో ఉంచారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌ను ప్రత్యేక పద్ధతిలో శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ ట్యాంక్ లో నిల్వ ఉన్న మురుగు నీటి నీ తొలగించి మెరుగుపరిచే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుర్గాపురం అనిత ఉప సర్పంచ్ బాణావతి గోపాల్ నాయక్ మరియు వార్డు సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని తాగునీటి నిల్వ ట్యాంకును ఆధునిక జర్మన్ టెక్నాలజీతో పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడి, ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు తాగునీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో కూడా నిర్వహించాలని ఐక్యత ఫౌండేషన్‌ను ప్రజలు కోరారు.

## శాంతి యాగాల ద్వారా మనశ్శాంతి తో పాటు కష్టాలు తొలగుతాయి



**91వ విశ్వశాంతి యాగానికి 2,50 లక్షల వేల విరాళం అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న 91వ శ్రీకృష్ణ కాలచక్ర విశ్వశాంతి మహా యాగం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ మనీలా సంజీవ్ యాదవ్ యాగ స్వామీజీ కి 2 ,50,000 లక్షల యాభై వేల రూపాయల విరాళాన్ని ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు కి అందజేసి తన ఆధ్యాత్మిక సేవాభావాన్ని వారు మాట్లాడుతూ, ప్రపంచ శాంతి, ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్రాభివృద్ధి కోసం నిర్వహిస్తున్న ఈ మహాయాగం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. యాగ నిర్వాహకులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో, నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు భక్తులు యాగ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెరిగిన పెట్రోల్, డీజిల్ అమ్మకాలు.. తగ్గిన ఎల్పీజీ సేల్స్

భారత్‌లో ఎల్‌నినో ప్రభావంతో కొన్నిరాష్ట్రాల్లో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. జులైలో నైరుతి రుతుపవనాలు బలహీనంగా మారడంతో వర్షాలు తగ్గి రైతులు, వాహనదారుల నుంచి పెట్రోలు , డీజిల్‌కు డిమాండ్ పెరగడంతో దేశంలోని మూడు ప్రధాన ప్రభుత్వ చమురు కంపెనీల విక్రయాలు పెరిగినటు

## శాంతి యాగాల ద్వారా మనశ్శాంతి తో పాటు కష్టాలు తొలగుతాయి



**యాగానికి 25 వేల రూపాయల విరాళం అందజేసిన కనుగుల జోగయ్య**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న 91వ శ్రీకృష్ణ కాలచక్ర విశ్వశాంతి మహా యాగం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వెల్దండ మాజీ మండల అధ్యక్షుడు కనుగుల జోగయ్య, యాగ నిర్వాహకులకు 25 వేల రూపాయల విరాళాన్ని నిర్వాహకులకు అందజేసి తన ఆధ్యాత్మిక సేవాభావాన్ని పెంపొందించారు. వారు మాట్లాడుతూ, ప్రపంచ శాంతి, ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్రాభివృద్ధి కోసం నిర్వహిస్తున్న ఈ మహాయాగం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. యాగ నిర్వాహకులు కనుగుల జంగయ్య కికృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో, నిర్వాహకులు మురళి, సతీష్, దారమోని గణేష్ ,సురేష్ ,భక్తులు యాగ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కడ్తాల పట్టణంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం




**స్నేహితులతో కలిసి కేకు కటింగ్ చేసిన ఉప్పల వెంకటేష్, గంప వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కడ్తాల్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్నేహితులందరూ ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి ఒకరికొకరు అలింగనం చేసుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వారందరూ ఒకే చోట చదువుకున్న తీపి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఆపద సమయంలో స్నేహితులు అండగా నిలవాలని ఎవరికి ఏ ఆపద వచ్చినా ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఆనందంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్మాస్ పల్లి సర్పంచ్ శ్రీను నాయక్, రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు మంగళపల్లి నరసింహ, రావిచెడ్ ఉపసర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్, బిఆర్ఎస్ పార్టీ రావిచెడు గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్, నాయకులు అమృతం పాండు, సురేష్, దాసు, వెంకటేష్, శ్రీకాంత్, మహేష్, రాకేష్, ఒగ్గు మహేష్, ఏ సురేందర్, శ్రావణ్ కుమార్, విశ్రాంత్, రషీద్, శశికాంత్, గౌస్, రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ధ్యాప నిఖిల్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఊర్కొండ మండలంలోని ఊరుకోండపేట గ్రామానికి చెందిన పోలే పెద్ద రామయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది .విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000 అందజేశారు.ఈ కార్యక్రమంలో ఊరుకొండపేట ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి గ్రామ వ వార్డు సభ్యులు కప్పెర సురేందర్, దేవాలయ ధర్మకర్త రాజేష్ కాంగ్రెస్ నాయకులు రమేష్ ,ఆంజనేయులు మల్లేష్ ,శ్రీను,నరసింహ, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఉర్కొండ మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన తాడెం పాపమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 కాంగ్రెస్ యువ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ నాయకులు, ధ్యాపా నిఖిల్ రెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ధ్యాప నిఖిల్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఊర్కొండ మండలంలోని ఊరుకోండపేట గ్రామానికి చెందిన పోలే పెద్ద రామయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది .విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000 అందజేశారు.ఈ కార్యక్రమంలో ఊరుకొండపేట ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి గ్రామ వ వార్డు సభ్యులు కప్పెర సురేందర్, దేవాలయ ధర్మకర్త రాజేష్ కాంగ్రెస్ నాయకులు రమేష్ ,ఆంజనేయులు మల్లేష్ ,శ్రీను,నరసింహ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మృతురాలు కుటుంబానికి ఆర్థిక చేయూత

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలంలోని వెంకటాపూర్ గ్రామం మాయని రాములమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ సుగుణ రాజు గ్రామ అధ్యక్షులు యాదయ్య గౌడ్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి నరేందర్, నిరంజన్, పాండు, బాలరాజు, నర్సిహ్మా,రమేష్,శ్రీను, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి చేయూత

**అందజేసిన కౌన్సిలర్ పాపిశెట్టి రాము**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండలంలోని రాఘాయిపల్లి గ్రామంలో కోనేటి లక్ష్మమ్మ గత కొంత కాలంగా అనారోగ్యాగా బాధ పడుతూ మరణించారు. ఈ విషయం ఆమనగల్ కౌన్సిలర్ పాపి శెట్టి రాము ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు మరియు కౌన్సిలర్ పాపిశెట్టి రాము కుటుంబ సభ్యులకు 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన వార్డు సభ్యులు సామ. ఈదన్న. మాజీ వార్డు నెంబర్ సామ. రాజు మరియు గ్రామ పెద్దలు సామ. ఈరయ్య కుమార్ పాల్గొన్నారు


## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండ పల్లి మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన మంగలి చిన్న అంజయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ ఉప సర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్ మృతుని నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయశీ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూలపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణ కోసం ఎలక్ట్రిక్ వాహనాలు ఎంతో ఉపయోగకరం




**చార్జింగ్ పాయింట్ ను ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ప్రస్తుత సమాజంలో విపరీతమైన పొగ కాలుష్యంతో ప్రజలు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని అధిగమించేందుకు కోసం మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయని వాటి ఉపయోగం వల్ల కాలుష్యం కొంత మెరుగు తగ్గవచ్చునని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. ఆదివారం అయ్య సాగర క్షేత్ర సమీపంలో ఎన్నారై రామకృష్ణ, జయప్రకాష్ ఏర్పాటు చేసుకున్న రేంజర్ ఇవి ఫాస్ట్ చార్జర్ ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ పాయింట్ ను రామ్ నుంతల సర్పంచ్ శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్ లతో కలిసి గంప వెంకటేష్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గంప మాట్లాడుతూ ప్రభుత్వాలు కూడా కాలుష్య నివారణ కొరకు విస్తృత ప్రచారం నిర్వహిస్తుందని ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం.. ఇంధనం ఆదా చేసేందుకోసం బ్యాటరీ వాహనాలను కొనుగోలు చేసి నడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి డైరెక్టర్ మంగళపల్లి నరసింహ, , అమృతం పాండు, జగన్ నాయక్, తులసి రామ్ నాయక్, నరేందర్, శాంతి లాల్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**శిబిరాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకటేష్**
**డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తల సేమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతం రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని యువతి యువకులు రక్తదానం చేయటం వల్ల ఒకరి ప్రాణాలు కాపాడిన వారవుతారని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా లు అన్నారు. ఆదివారం కడ్తాల్ పట్టణంలో ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ ఫర్ లైఫ్ ఆధ్వర్యంలో తల సేమియా బాధిత చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పల వెంకటేష్ గుప్తా, గంప వెంకటేష్ గుప్తాలు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి యువతి యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం వల్ల ఆపద సమయంలో ఏవైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం చాలా అవసరం అవుతుందని అన్నారు. అలాంటివారికి మీరు ఇచ్చే రక్తం ఒకరి ప్రాణాలు కాపాడవచ్చునని గుర్తు చేశారు.



అదేవిధంగా తల సేమియా వ్యాధితో బాధపడే వారు వైద్యుల సూచన మేరకు 15 లేదా 20 రోజుల కోసారి రక్తం అవసరం అవుతుందని సరైన సమయానికి రక్తం అందకపోతే వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. మీరు ఇచ్చే రక్తం వారి ప్రాణాన్ని నిలబెడుతుందని వారన్నారు. ఫ్రెండ్స్ ఫర్ లైఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం లో స్వచ్ఛందంగా 60 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్, రైతు సమన్వయ సమితి సభ్యులు మంగళపల్లి నరసింహ, రావిచెడు ఉపసర్పంచ్ యాదయ్య, రావిచెడు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్, అమృతం పాండు, సురేష్, దాసు, ఏ సురేందర్, జి శ్రావణ్ కుమార్, విశ్రాంత్, రషీద్, శశికాంత్, గౌస్, రాకేష్, అబ్బ రమేష్, వెంకటేష్, శ్రీకాంత్, మహేష్, రాకేష్, ఒగ్గు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను ఏకం చేస్తాం

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్.**

అగ్నిధారన్యూస్మహమ్మదాబాద్/గండిడ్:

కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బీసీల రాజ్యమే కావాలి బీసీల లెక్కలు తీసి బీసీల వాటా తేల్చకపోతే జన్ జీ ఉద్యమం ఇక్కడ కూడా మొదలవుతుంది ఓబిసి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ లో దోమ వెంకటేష్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు జ్ హెచ్చరిక. ఆగస్టు 7న బెంగళూరులో జాతీయ ఓబీసీ మహాసభ గండీడ్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో ఆగస్టు 7న జరగబోయే కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు మన్మోహన్ సింగ్ సిటీ యూనివర్సిటీలో 11 జాతీయ ఓబిసి మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ మహాసభకు అన్ని రాష్ట్రాల నుండి ఓబీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీ కులగలను చేపట్టాలని జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని చట్టసభల్లో 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జాతీయ మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లు డీలిమిటేషన్ అంశాలను ముందుకు తీసుకురావాలని



సూచిస్తుంది అని పేర్కొన్నారు ఓబీసీలకు రాజకీయ రిజర్వేషన్లపై స్పష్టత లేకుండా అలాంటి బిల్లులను ఆమోదించకూడదని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటులో వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు మహిళా బిల్లు డీలిమిటేషన్ వల్ల బీసీలకు రాజకీయంగా ప్రయోజనం ఉండదని బీసీల ఆకాంక్షలను ప్రభుత్వం పట్టించుకోకపోతే దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మిరి లక్ష్మయ్య, గిరమోని శ్రీనివాసులు, దిండికాడి గోపాల్ , కొమిరెడ్డిపల్లి రాములు, గిరి మోని అంజయ్య, బంటు నర్సప్ప ,బోయినీ గోపాలు, కొత్త గోపాలు, కొత్త నారాయణ ,శంకరయ్య , చంద్రయ్య, వెంకటయ్య, మాజీ సర్పంచ్ హనుమంతు, వెంకటేష్, యాదగిరి ,రామకృష్ణ, కురుమయ్య, ఆంజనేయులు, సత్యనారాయణ, కొమ్మూరు నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## సమరకేతన్‌కు ఏఐటీయూసీ నాయకుల నివాళి



**యాకయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి**


అగ్నిధార న్యూస్,(రామగుండం):

సీపీఎం నాయకుడు కామ్రేడ్ యాకయ్య కుమారుడు సమరకేతన్ మృతికి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సమరకేతన్ హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం కన్నుమూశారు. ఈ నేపథ్యంలో గోదావరిఖనిలోని యాకయ్య నివాసానికి చేరుకున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ--గుర్తింపు సంఘం) నాయకులు సమరకేతన్ పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, యాకయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సమరకేతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన నాయకులు, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. నివాళులర్పించిన వారిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ రంగు శ్రీను, కోశాధికారి కామ్రేడ్ ఎస్. వెంకట్ రెడ్డి, కార్యాలయ కార్యదర్శి కామ్రేడ్ తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మసీదు కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ మతీన్ ఎంపిక

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా గజ్వేల్



నియోజకవర్గం ?గజ్వేల్ పట్టణ మసీదు కమిటీ నూతన అధ్యక్షుడిగా సయ్యద్ మతీన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్ని మతినికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.? ఈ సందర్భంగా మతిన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించి, గెలిపించిన ముస్లిం సోదరులందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు. ముస్లిం మైనార్టీల సంక్షేమం అభివృద్ధికి ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తూ శ్రమిస్తాను. ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చిలుకూరి మహేందర్ రెడ్డి జగదేవపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపల్లి కరుణాకర్ జగదేవపూర్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి నాయిని యాదగిరి మైనార్టీ లు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తబితా ఆశ్రమంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు




**చిన్నారులతో కేక్ కోసి ఆనందం పంచుకున్న అతిథులు**

అగ్నిధార న్యూస్,(రామగుండం):

రామగుండం నియోజకవర్గంలోని తబితా ఆశ్రమంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. "మెరుగైన సమాజం కోసం పోరాటం" సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమ చిన్నారులతో కలిసి కేక్ కోసి స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి సంస్థ అధ్యక్షుడు మద్దెల దినేష్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో కలిసి కేక్ కోసి వారికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులంతా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన చిన్నారులను ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ సొంత పిల్లల్లా ప్రేమతో పెంచుతూ ఆదరిస్తున్న తీరు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కౌన్సిల్ సభ్యుడు తొడుపునూరి రమేష్ కుమార్, అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) సీనియర్ నాయకుడు ఎం.ఏ. గౌస్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వై. లెనిన్ తదితరులు పాల్గొని చిన్నారులతో మమేకమై స్నేహితుల దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆశ్రమ చిన్నారులు పాటలు, ఆటపాటలతో తమ ప్రతిభను ప్రదర్శించి కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు. కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

## వాట్సాప్‌లో కొత్త రూల్.. వయస్సు వివరాలపై చర్చ!

ప్రపంచంలో ఎక్కువమంది ఉపయోగించే మెసేజింగ్ యాప్‌లలో ఒకటైన వాట్సాప్‌లో కొత్త మార్పు కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది భారతీయ వినియోగదారులను తమ పుట్టిన తేదీ వివరాలు నమోదు చేయాలని వాట్సాప్ కోరుతున్నట్లు సమాచారం. దీంతో వాట్సాప్ వయస్సు ధృవీకరణ నిబంధనలను తీసుకురావడానికి సిద్ధమవుతోందా?.. అనే చర్చ మొదలైంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు కూడా వైరల్ అవుతున్నాయి. ఇందులో యూజర్లను పుట్టిన తేదీని నమోదు చేయమని కోరుతున్నట్లు కనిపించింది. బహుశా భారత ప్రభుత్వం నిబంధనల కారణంగా ఈ అప్డేట్ తీసుకొస్తోందా?, అనే సందేహం కలుగుతోంది. అయితే.. ఈ విషయంపై ఇప్పటివరకు వాట్సాప్ కానీ, భారత ప్రభుత్వం కానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కాబట్టి ఇది పూర్తిగా నిజమని నమ్మలేము. అధికారిక సమాచారం వచ్చే వరకు వేచి చూడాలి.

## అమెరికా తెలుగు సంఘం ఆటా వేడుకల్లో ఆధ్యాత్మిక శోభ




**పత్రీజీ మహేశ్వర మహా పిరమిడ్ స్టాల్‌ను సందర్శించిన లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న మహా వేడుకల్లో బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రవాస ధ్యానులు ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్ ను బోర్డ్ ఆఫ్ ట్రస్టీ కిశోర్ గూడూరుతో కలిసి లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి సందర్శించ్చారు. విదేశాలలోనూ మన భారతీయ సనాతన ధ్యాన సంస్కృతిని, పిరమిడ్ శక్తిని విస్తరిస్తున్న తీరు అభినందనీయమని,ఈ వేడుకల్లో పిరమిడ్ మాస్టర్లు సుందర్ కస్బా, సవితా కస్బా,అనిల్ దొరణాల,భారతి చల్లాలు ధ్యాన శక్తి యొక్క గొప్పదనాన్ని, మానవ జీవితంలో ధ్యానం యొక్క అవసరాలను వివరిస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు.

మహేశ్వర మహా పిరమిడ్ ద్వారా పత్రీజీ ఆశయాలను, ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత ఎలా సాధ్యమవుతుందనే అంశాలపై ప్రవాస ధ్యానులు సందర్శకులకు అవగాహన కల్పించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. అదేవిధంగా అమెరికాలోని అట్లాంటా నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోయే 'మహా పిరమిడ్' విశేషాలను నిర్వాహకులు, పిరమిడ్ మాస్టర్లు వివరించినట్లు తెలిపారు. ధ్యానానికి మారు పేరైన మహేశ్వర మహా పిరమిడ్ మన కడ్తాల్ ప్రాంతంలో ఉండడం, అంతర్జాతీయ వేదికలలో గుర్తింపు పొందడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.

## సమాజంలోని ప్రతి ఒక్కరూ దైవ చింతనతో మెలగాలి

**యజ్ఞంలో పూజలు చేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

సమాజంలోని ప్రతి ఒక్కరూ దైవచింతన భక్తి మార్గంలో నడిస్తే మనసుకు ప్రశాంతత దైవ అనుగ్రహం లభిస్తాయని వెల్దశీడ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహా యాగం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగశాల ప్రదక్షణ చేశారు. అనంతరం స్వామీజీ ఆశీస్సులు తీసుకొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలోని మానవులందరూ సుఖ సంతోషాలతో జీవించడంతోపాటు అన్నదాతలు బాగా పంటలు పండించేందుకు వర్షం కురియాలనే లక్ష్యంతో సమాజం బాగుండాలనే తపనతో నిర్వహిస్తున్న యాగం ఎంతో గొప్పది అని చెప్పారు. దైవం కరుణిస్తే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. విశ్వంలోని సమస్త ప్రజల కర్మలను రోగాలను మానసిక దౌర్భాల్యాన్ని తొలగించి పాడి పంటలు సమృద్ధిగా రండి అందరూ అభివృద్ధి చెంది సుఖసంతోషాలతో జీవించాలని వారు అన్నారు. ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీకృష్ణ కాలచక్రం, విష్ణు పంచాయతనం ఆయుత చండీ, అతిరుద్ర హోమాలు యాగాలు వివిధ కళ్యాణాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఎంతో సంతృప్తి ఇస్తుందన్నారు. అందరి బాబు కోసం శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాగం ఫలితం ఇవ్వాలని అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. వేకువ జామున ప్రత్యేక పూజలు నవగ్రహ, నక్షత్ర, సరస్వతి పూజలు జపాలు పారాయణ హోమాలు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ విశేష హోమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని హోమం ఆచరించారు. సాయంత్రం శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవో పేతంగ ఘనంగా నిర్వహించారు. వేద పండితులు పటిస్తున్న వేద ఘోష కల్వకుర్తి ప్రాంతంలో భక్తి భావాన్ని పెంచుతుంది. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, పుస్తకాల రాహుల్, ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఇరుకుల రామకృష్ణ, గణేష్,చింతల రవి, చంద్రకుమార్, హకీం రాజేష్, శ్రీరాములు, మాచిపెద్ది శివకుమార్, కొండూరు గోవర్ధన్, కల్వ మనోహర్, యాగ నిర్వాహకులు బీచ్చని బాలకృష్ణ, జూలూరు ప్రకాష్, పోలా సురేందర్, అప్పాయిపల్లి శ్రీనివాస్, గుబ్బ వెంకటేష్, మురళి, శ్రీధర్, కొండూరు కృష్ణయ్య, గోవిందు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్లో గాదిరాల్ యువకుల సత్తా



అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:

మహబూబ్ నగర్, వికారాబాద్ జిల్లాల అద్వర్యంలో నిర్వహించిన 18 వ ఇషా గ్రామోత్సవం టోర్నమెంట్ లో 30 కి పైగా గ్రామాలతో ఆదివారం నాడు పోటీపడి ద్వితీయ స్థానంసాధించి హైదరాబాద్ పోటీలకి అర్హత పొందిన గాదిర్యాల్ గ్రామ వాలీబాల్ టీమ్ కుర్రాళ్లు హర్షవర్ధన్ కెప్టెన్ వెంకట్, రమేష్,గణేష్, గని,శివ, భాను ప్రసాద్ టీం పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

**ఐదుగురు అరెస్టు -- రూ.1.10 లక్షలకు పైగా నగదు స్వాధీనం**

అగ్నిధార న్యూస్ (మంథని):



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధి సోమ గూడెం గ్రామంలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసు లు ఆదివారం మెరుపు దాడి నిర్వహించి ఐదుగురిని అదుపు లోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 1,10,630 నగదు, 52 పేక ముక్కలు, ఐదు మొబైల్ ఫోన్లు, మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకు న్నారు. పోలీసుల వివరాల ప్రకారం, సోమగూడెం లోని ఓ ఇంట్లో నగదును పందెంగా పెట్టి పేకాట నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనరేట్ నార్కోటిక్ బృందం,టాస్క్‌ఫోర్స్‌కు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ప్రత్యేక బృందం అర్ధరాత్రి సమయంలో ఆకస్మిక దాడి నిర్వహించగా, నగదు పందేలతో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకున్నారు. పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదు, వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కాసిపేట పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగినా లేదా జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా రామగుండం పోలీస్ కమిషనరేట్ నార్కోటిక్ బృందం టాస్క్‌ఫోర్స్ పోలీసులకు తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# యంగ్ ఇండియా పాఠశాలను జగదేవపూర్ కు మంజూరు చేయాలి

**ప్రభుత్వం ఆలోచించి అన్ని వసతులు అందుబాటులో వున్నా జగదేవపూర్ పీర్లపల్లి 41.28ఎకరాల భూమిని ఎంచుకోవాలి**
**ప్రస్తుతం ఆ భూమి విద్యా శాఖ అధీనంలో వుంది**
**జగదేవపూర్ సర్పంచ్ ల ఫోరమ్ డిమాండ్**



అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా గజ్వేల్

,జగదేవపూర్ యంగ్ ఇండియా పాఠశాలను జగదేవపూర్ మండలంలో నిర్మించాలని ఆదివారం జగదేవపూర్ మండల సర్పంచ్ ల సమావేశం లో సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడానికి పేద విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలోనీ ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా పాఠశాలను నిర్మించడానికి నిర్ణయించిదన్నారు . అందులో భాగంగా గజ్వేల్ నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేశారని, దీనిని నియోజకవర్గంలో ఎక్కడ నిర్మించాలనే విషయం పై అధికారులు పలు ప్రాంతాలను సందర్శించి నివేదిక సమర్పించినట్లు తెలిసిందన్నారు. జగదేవ్ పూర్ గ్రామ సరిహద్దులోనీ పీర్లపల్లి గ్రామానికి చెందిన ఎండపల్లి యాదగిరిరెడ్డి విద్యాశాఖ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం నిర్మాణానికి 41.28 ఎకరాల భూమిని దానంగా ఇవ్వడం జరిగిందని అట్టి స్థలం విద్యాశాఖ ఆధీనంలోనే ఉందని, కాబట్టి యంగ్ ఇండియా పాఠశాల ఇక్కడ నిర్మిస్తే భూమిని కాపాడుకోవడం తోపాటు మూడు జిల్లాల సరిహద్దులో వెనకబడి ఉన్న ఈ ప్రాంతంలోని పేద విద్యార్థులకు, యువతకు మంచి విద్య అవకాశాలు కల్పించినట్లు అవుతుందని తెలిపారు. జగదేవపూర్ మండలానికి యంగ్ ఇండియా పాఠశాల తీసుకురావడానికి యంగ్ ఇండియా సాధన సమితి కి సర్పంచ్ ల ఫోరమ్ మద్దతును తెలియజేస్తున్నాము వారి ఆధ్వర్యంలో మనందరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులతో పాటు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చి అధికారులకు వినతి పత్రాలు సమర్పించి జగదేవ్ పూర్ లో యంగ్ ఇండియా పాఠశాల ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.

యంగ్ ఇండియా పాఠశాలను సాధించడానికి వివిధ రూపాలలో నిరసన తెలియజేయడంతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఓంప్రకాష్, కవిత లోలాకర్ రెడ్డి,చెక్కల పరమేష్ పోసాన్ పల్లి రాజు , చెరుకు రజిత అశోక్,కర్రే పద్మారావు , నర్రా కనకయ్య,రాచమళ్ళ ఎల్లేష్ , తుమ్మల జ్యోతి మహేష్, నర్సళ్ల దీన రాజలింగం,బత్తిని రాజు, కృష్ణా,తదితరులు పాల్గొన్నారు.

## నందినగర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన యువనేత

**జన్మదినం సంబంధించిన బర్త్ డే ఫ్రేమ్ అందజేత**
**పూరీ తీరాన సైకత శిల్పంను ఏర్పాటు చేసిన చిర్రా రవీందర్ యాదవ్**
**సైకత శిల్పం చిత్ర పటాన్ని కేటీఆర్ కి అందించిన చిర్రా రవీందర్ యాదవ్**
**రవీందర్ యాదవ్ పై ప్రశంసలు కురిపించిన వర్కింగ్ ప్రెసిడెంట్**
**శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలు, పార్టీ బలోపేతంపై చర్చ**
**వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో వచ్చే ప్రతి ఎన్నికల్లో భారాసదే విజయం**
**శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధీమా**

**శేరిలింగంపల్లి** : భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ నందినగర్ లోని ఆయన నివాసంలో ప్రత్యేకంగా కలిశారు.మర్యాదపూర్వక సమావేశంలో కేటీఆర్ కి సైకత శిల్పంతో కూడిన చిత్ర పటాన్ని అందించారు.కేటీఆర్ జన్మదినం సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ పూరీ తీరాన సైకత శిల్పాన్ని ఏర్పాటు చేసి బర్త్ డే విషెస్ తెలిపారు. అందుకు సంబంధించిన ఫోటో ఫ్రేమ్ ను కేటీఆర్ కి అందించారు. ఫోటో ఫ్రేమ్ తో పాటు సైకత శిల్పం విషయాలను వివరించారు.ఈ సందర్భంగా కేటీఆర్,చిర్రా రవీందర్ యాదవ్ పై ప్రశంసలు కురిపించారు. బాగుందని కితాబిచ్చారు. అలాగే శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలను సైతం చర్చించారు. పార్టీ బలోపేతంకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లుగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో భారాసను గెలిపించుకొని తీరుతామన్నారు. ఎంత మంది నేతలు పార్టీలు మారినా భారాసకు తిరుగులేదని, యువ నాయకత్వంతో ముందుకు సాగుతున్నామని, జెన్ జీ ఆశయాలకు అనుగుణంగా బలోపేతం జరుగుతుందని వెల్లడించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో



వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరేస్తామని ఆయన వెల్లడించారు.

## రామకృష్ణపురంలో విజయవంతమైన రక్తదాన శిబిరం

**తలకొండపల్లి :** తలకొండపల్లి మండలం రామకృష్ణపురంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ (డిస్ట్రిక్ట్ 320ఏ) ఆధ్వర్యంలో దివంగత జి.అంజి రెడ్డి స్మారకార్థం ఆదివారం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.ఈ శిబిరాన్ని లింగారావుపల్లి సర్పంచ్ లయన్ కాసు శ్రీనివాస్ రెడ్డి,లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవ రెడ్డి,డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్స్ లయన్ మిట్టపల్లి సునంద అంజయ్య,లయన్ జూలూరి రమేష్,లయన్ బండెల రామచంద్ర రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మనిషి ప్రాణాన్ని కాపాడే అత్యంత విలువైన దానం రక్తదానం అని అన్నారు.రక్తదానం అత్యున్నత మానవ సేవ అని,ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి అవసరమైన వారికి ప్రాణదాతగా నిలవాలని పిలుపునిచ్చారు.దివంగత జి.అంజి రెడ్డి జీవితకాలంలో ఎన్నోసార్లు రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారని,వారి సేవా స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఈ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.లయన్స్ సభ్యులు రక్తదానం మహాదానం ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలకు జీవదానం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ప్రతి ఆరోగ్యవంతుడు ఏడాదికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలని కోరారు.శిబిరంలో యువత స్వచ్ఛంద రక్తదాతలు విశేషంగా స్పందించి 40 మంది రక్తదానం చేశారు..రక్తదానం చేసిన ప్రతి వ్యక్తి ఒక ప్రాణాన్ని మాత్రమే కాదు ఒక కుటుంబానికి కొత్త ఆశను అందిస్తాడు అని పిఆర్ఓ పాషా తెలిపారు.ఈ కార్యక్రమానికి క్యాంప్ చైర్మన్ లయన్




పి.అంజి రెడ్డి నాయకత్వం వహించారు.లయన్స్ క్లబ్ సభ్యులు,గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి,కోటేశ్వర్ రెడ్డి,రంజిత్ రెడ్డి,కోటి రెడ్డి,యువత,మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్ఞాపకాల జల్లు.. స్నేహబంధాల సందడి..!

**శంకరపల్లి జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**
**గురువులను ఘనంగా సత్కరించిన శిష్యులు..**
**రెండు దశాబ్దాల తర్వాత కలిసిన విద్యార్థులు**

**చేవెళ్ల :** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శంకరపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 2006--07 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు రెండు దశాబ్దాల అనంతరం ఒకేచోట కలుసుకున్న సహపాఠులు బాల్యస్మృతులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగ క్షణాలను ఆస్వాదించారు.ఒకప్పుడు కలిసి కూర్చున్న తరగతి గదులు, ఆడుకున్న పాఠశాల మైదానం, ఉపాధ్యాయుల బోధనలు, స్నేహితులతో గడిపిన మధురానుభూతులను నెమరువేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనందం, ఆత్మీయత, చిరునవ్వులు, భావోద్వేగాలతో సమ్మేళనం ఆహ్లాదకర వాతావరణంలో



కొనసాగింది. ఈ కార్యక్రమానికి అప్పటి ప్రధానోపాధ్యాయుడు బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు సురేష్, శ్రీశైలం, అంజయ్య, సత్యనారాయణ, పెంటయ్య, మల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీదేవి, అంబిక, కిషన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తమ జీవితాలకు పునాది వేసిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. గురువులు కూడా తమ శిష్యులు వివిధ రంగాల్లో స్థిరపడటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. 2006--07



విద్యాసంవత్సరానికి చెందిన సుమారు 100 మంది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సరదా ఆటలు, అనుభవాల పంచుకోలు, జ్ఞాపకాల ముచ్చట్లు, ప్రేరణాత్మక ప్రసంగాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, “కాలం మారినా.. స్నేహం మారదు.. గురువుల బోధనలు జీవితాంతం మార్గదర్శకమే” అని పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మతల్లి బోనాల మహోత్సవం





అగ్నిధారన్యూస్ “(సంగారెడ్డి)’

సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ శివారులో వెలసిన రేణుక ఎల్లమ్మతల్లికి ఆషాఢమాసం ను పురస్కరించుకుని ఆదివారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది,ముందుగా అమ్మవారికి అభిషేకం చేసి,ప్రత్యేక పూజాకార్యక్రమాలు గావించి,ఘటంను సమర్పించారు, అనంతరం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీరేణుక ఎల్లమ్మతల్లికి ఒడి బియ్యం పోసి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు,తదనంతరం డోలు వాయిద్యాలు డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పునకలు,పిల్లలు,పెద్దలు,యువకుల నృత్యాల నడుమ పురవీధులగుండా ఊరేగింపుగా వచ్చి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించారు.

## యాదవ సంఘాల అత్యవసర సమావేశం

**వసతి గృహ నిర్మాణ యాత్రపై తుది కార్యాచరణ.**
**ఆగస్టు 4న సాయంత్రం 5 గంటలకు సమావేశం.**

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి,ఆగస్టు 02:(కమాన్ ప్రెస్ క్లబ్ న్యూస్)

జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లోని యాదవ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో ఈనెల 4 మంగళవారం సాయంత్రం 5 గంటలకు అఖిల భారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘాల అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్,మారం తిరుపతి యాదవ్ లు తెలిపారు.యాదవ

భవిష్యత్ తరాల విద్యార్థుల సౌలభ్యం కోసం చేపట్టబోయే ఈ బృహత్కర నిర్మాణ యాత్రకు తగిన కార్యాచరణను రూపొందించేందుకు ఈ సమావేశం కీలకమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో యాత్ర నిర్వహణ,స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక తయారీ, నిధుల సమీకరణకు అనుసరించాల్సిన సులభతర విధానాలు, జిల్లాలోని మండలాలు, గ్రామాల వారీగా నాయకులకు బాధ్యతల కేటాయింపు, విస్తృత ప్రచార కార్యక్రమాలు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయడం తదితర ముఖ్యాంశాలపై సమగ్రంగా చర్చించి తుది నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవ సంఘాల నాయకులు,అఖిల భారత యాదవ మహాసభ పదాధికారులు,యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,యువజన, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మేధావులు,యాదవ సమాజ ప్రముఖులందరూ ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై,తమ విలువైన సూచనలు, సలహాలు అందించి విద్యార్థి వసతి గృహ నిర్మాణ నిధుల సమీకరణ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేణి రాజేందర్ యాదవ్,గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం అధ్యక్షులు అట్ల సాగర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గమ్మ తల్లి బోనాల మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్‌లో నిర్వహించిన శ్రీ దుర్గమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూన శ్రీశైలం గౌడ్ ఆ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నరు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్ ముదిరాజ్, 296 డివిజన్ ప్రెసిడెంట్ జక్కుల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఆకుల ప్రేమ్, ఉదయ్ గౌడ్, బాల్ రెడ్డి, నవీన్ గౌడ్, ఆకుల మల్లేష్, కావలి శివకుమార్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## రేణుకా ఎల్లమ్మ కళ్యాణంలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల** : రామంతాపూర్, శ్రీనగర్ కాలనీలోని భారత్ నగర్లో అత్యంత వైభవంగా జరిగిన రేణుకా ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం లో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలందరిపై ఆ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో అరుణ్ పటేల్ తో పాటు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంగ శోభా,మెంగ రవి, అరుణ్ సాయి, యస్ రామ్ రెడ్డి,రాపోలు శ్రీనివాస్ కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాలాజీ ఎంక్లేవ్ ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ లో బన్నాల

**ఉప్పల్ :** బీరప్ప గడ్డ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ లో కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వేణుగోపాల్ రెడ్డి,ఓంకార్ సింగ్ వారి కాలనీ సభ్యులతో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,గత నెల బాలాజీ ఎన్క్లేవ్ కాలనీ పర్యటనలో భాగంగా కాలనీలోని పలు వీధుల్లో రోడ్డు సైడ్ చెత్తా చెదారాలు నిండిపోయి ఉన్న విషయాన్ని కాలనీ అధ్యక్ష కార్యదర్శులు మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు తెలపడం జరిగింది.అందులో భాగంగా ఆదివారం బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఏర్పాటు చేసి కాలనీ లోని పలు వీధుల్లో చెత్త మరియు గార్బేజ్ తొలగించడం జరిగింది. అదేవిధంగా బాలాజీ ఎంక్లేవ్ పార్క్ మరియు నార్త్ కళ్యాణ్ పూరి ఎంట్రన్స్ లో గార్బేజ్ నిండిపోతున్న విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి తేవడం జరిగింది, అందులో భాగంగా బాలాజీ ఎంక్లేవ్ నార్త్ కళ్యాణ్పురి వారి సౌజన్యంతో కెమెరాలను ఏర్పాటు చేయిస్తామని మాజీ కార్పొరేటర్ తెలపడం జరిగింది కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు




## మౌళీ క్రైమ్ కామెడీకి ఇంట్రెస్టింగ్ టైటిల్

### వెరైటీ టైటిల్‌తో రాబోతున్న మైత్రీ మూవీ మేకర్స్..

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ మరో ఆసక్తికరమైన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్' సినిమాతో విజయాన్ని అందుకున్న యువ నటుడు మౌళి తనూజ్ ప్రశాంత్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రానికి 'దొంగ నా కొడకా' అనే వినూత్నమైన టైటిల్‌ను ఖరారు చేసినట్టు తెలుస్తుంది.. ఈ చిత్రానికి నూతన దర్శకుడు శ్రీను కంబాల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ చివరి దశకు చేరుకున్న ఈ మూవీని క్రైమ్ కామెడీ జానర్‌లో తెరకెక్కిస్తున్నారు. వినోదంతో పాటు థ్రిల్లింగ్ అంశాలను కలగలిపిన కథతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా దర్శకుడు శ్రీను కంబాల ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. కథలో వచ్చే ట్విస్టులు, కామెడీ ట్రాక్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ కళాశాలలో ఘనంగా ఆవిష్కరించేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. యువతను ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఈ ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. టైటిల్ ప్రకటించకముందే సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చ జరుగుతుండగా, ఇప్పుడు 'దొంగ నా కొడకా' అనే టైటిల్ ప్రేక్షకుల్లో మరింత క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రంలో సుష్మితా షెన్ కథానాయికగా నటిస్తోంది. హీరో–హీరోయిన్ల మధ్య వచ్చే వినోదభరితమైన సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని సమాచారం. సినిమాటోగ్రాఫర్ సూర్య బాలాజీ తన కెమెరాతో చిత్రానికి ప్రత్యేక విజువల్ టోన్ అందిస్తున్నట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలకు తగ్గట్టుగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కథకు తగ్గట్టుగా నాణ్యమైన నిర్మాణ విలువలు, వినోదాత్మక స్క్రీన్‌ప్లే, విభిన్నమైన పాత్రలు సినిమాపై మంచి అంచనాలు పెంచుతున్నాయి. త్వరలోనే టైటిల్, ఫస్ట్‌లుక్ విడుదలతో పాటు సినిమా విడుదల తేదీ, టీజర్, ట్రైలర్ వంటి ఇతర వివరాలను కూడా చిత్ర బృందం ప్రకటించనుంది. వినూత్నమైన టైటిల్‌తో వస్తున్న 'దొంగ నా కొడకా' ప్రేక్షకులను ఏ స్థాయిలో అలరిస్తుందో చూడాలి.

## చిరంజీవి, నాగార్జునతో మల్టీస్టారర్.. అనిల్ ప్లాన్ అదుర్స్

మల్టీ స్టారర్ చిత్రాలకు తెలుగులో మంచి ఆదరణ ఉంటుంది. ఇద్దరు స్టార్ హీరోలు కలిసి నటిస్తే.. యావరేజ్ ఉన్నా సరే.. సినిమాను సూపర్ హిట్ చేస్తారు. అందుకే గతంలో ఎక్కువగా మల్టీస్టారర్ చిత్రాలు వచ్చేవి. ఈ మధ్య తెలుగు హీరోలంతా పాన్ ఇండియా సినిమాలపై ఫోకస్ పెట్టడం.. సోలోగా రాణించాలనే తపనతో మల్టీస్టారర్‌పై ఆసక్తి చూపించడం లేదు. అయితే స్టార్స్ కలిసి చేస్తే మాత్రం ఆ సినిమా చూడాలని ప్రేక్షకులు కోరుకుంటున్నారు. దర్శకుడు అనిల్ రావిపూడి ఇప్పుడు అదే చేయబోతున్నాడు. టాలీవుడ్ సీనియర్ హీరోలు మెగాస్టార్ చిరంజీవి, నాగార్జునలతో క్రేజీ సినిమా తెరకెక్కించబోతున్నాడట. అనిల్ రావిపూడి సినిమాలు ఎలా ఉంటాయో తెలిసిందే. స్టార్స్‌తో కూడా కామెడీ చేయించి హిట్ కొడతాడు. ఇప్పటికే చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణలతో బ్లాక్ బస్టర్ హిట్స్ తీశాడు. ఇప్పుడు ఆయన ఫోకస్ నాగార్జునపై పడింది. నాగార్జునతో సినిమా చేస్తానని అనిల్ ఎప్పటి నుంచో చెబుతున్నాడు. త్వరతోనే ఈ ప్రాజెక్ట్‌ని పట్టాలపైకి ఎక్కించబోతున్నాడు. ప్రస్తుతం నాగార్జున తన 10వ సినిమాలో బిజీగా ఉన్నాడు. ఇది పూర్తయిన తర్వాత అనిల్‌తో సినిమా చేస్తాడని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. అయితే తాజా సమాచారం ప్రకారం.. నాగార్జునతో సోలో సినిమా కాకుండా చిరంజీవిని కూడా కలిపి మల్టీస్టారర్ రూపొందించాలని అనిల్ ప్లాన్ చేస్తున్నాడట. ఇలా ఇద్దరూ కలిసి ఒకే సినిమాలో కనిపిస్తే అభిమానులకు అది నిజంగా పండగ అనే చెప్పొచ్చు. అంతేకాదు.. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా ఈ సినిమాపై భారీ క్రేజ్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.






## రామాయణంలో సీత పాత్ర వివాదం..

### సాయి పల్లవి పాత ఇంటర్వ్యూ వైరల్!

రామాయణంలో సీత పాత్రలో నటిస్తున్న సాయి పల్లవి ఎంపికపై సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. సీత పాత్రకు సాయి పల్లవిని ఎలా తీసుకున్నారంటూ కొందరూ కామెంట్లు చేస్తుండగా.. ఈ చర్చల మధ్య సాయిపల్లవి గతంలో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ నెట్టింట వైరల్ అవుతోంది. సాంప్రదాయ రూపురేఖల గురించి కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, ఆమె నటనకు, సహజ సౌందర్యానికి మరికొందరు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో తన చిన్ననాటి మొటిమల సమస్య, ఫెయిర్‌నెస్ క్రీమ్ యాడ్ తిరస్కరించడం గురించి సాయి పల్లవి గతంలో చెప్పిన ఆసక్తికర విషయాలు మళ్లీ చర్చనీయాంశమయ్యాయి. సినిమాల్లోకి రాకముందు తనకు ఉన్న మొటిమలు, రోసిషియా సమస్య కారణంగా ఎంతో ఆందోళన చెందానని సాయి పల్లవి గతంలో తెలిపారు. 'ప్రేమమ్' సినిమా విడుదలకు ముందు నేను ఎన్నో ఫెయిర్‌నెస్ క్రీమ్‌లు వాడాను. ముఖంపై మొటిమల వల్ల ఎంతో మానసిక వేదన అనుభవించాను. నలుగురిలోకి వెళ్లడానికి భయపడేదాన్ని. జనం నా కళ్లను కాకుండా నా మొటిమలనే చూస్తున్నారని బాధపడేదాన్ని అని ఆమె గుర్తుచేసుకున్నారు. అయితే 'ప్రేమమ్' చిత్రంతో ప్రేక్షకులు తనను ఉన్నట్లుగానే ఆదరించడంతో తనలో ఆత్మవిశ్వాసం పెరిగిందని ఆమె చెప్పారు. సౌందర్య ప్రమాణాలు, రంగు వివక్షపై సాయి పల్లవి ఎప్పుడూ కఠినంగా వ్యవహరిస్తుంటారు. ఇందులో భాగంగానే రూ. 2 కోట్ల విలువైన ఫెయిర్‌నెస్ క్రీమ్ ఎండార్స్‌మెంట్ ఆఫర్‌ను ఆమె సున్నితంగా తిరస్కరించారు. సమాజంలో ఇటువంటి ప్రచారాలు యువత ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆమె భావించారు. సమాజంలో రంగు ఆధారంగా ఎంతోమందిని చిన్నచూపు చూస్తున్నారు. అలాంటి ప్రమాణాలను నేను ప్రమోట్ చేయలేను అని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆమె పాత వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతున్నాయి.

## 'ఎల్లమ్మ' అప్‌డేట్.. దేవి వింటేజ్ ఫస్ట్ లుక్




'బలగం' ఫేమ్ వేణు దర్శకత్వం వహిస్తున్న కొత్త సినిమా 'ఎల్లమ్మ'. ఎప్పటినుంచో సెట్స్ మీద ఉంది. ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఈ ప్రాజెక్టుతో హీరోగా పరిచయమవుతున్నాడు. కొన్నాళ్ల క్రితం గ్లింప్స్ లాంటి వీడియో రిలీజ్ చేశారు. తర్వాత నుంచి పూర్తిగా సైలెంట్ అయిపోయారు. మళ్లీ ఇన్నాళ్లకు మరో అప్‌డేట్ ఇచ్చేశారు. దేవిశ్రీ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా 'ఎల్లమ్మ' ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఇందులో పార్శి అనే కుర్రాడిగా కనిపించబోతున్నాడు. క్లీన్ షేవ్ చేసిన లుక్‌లో దేవి డిఫరెంట్‌గా ఉన్నాడు. చెప్పాలంటే బయట కనిపించేదానికి సినిమాలో కనిపించే దానికి మొత్తానికి మార్చేసినట్లు తెలుస్తోంది. దిల్ రాజు ఈ చిత్రానికి నిర్మాత కాగా హీరోయిన్ ఎవరు? మిగతా నటీనటులు ఎవరనేది ఇంకా బయటపెట్టలేదు. రిలీజ్ ఎప్పుడనేది కూడా ప్రస్తుతానికి ఇంకా సస్పెన్స్.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com